
షణ్ముఖ
SHANMUKHAVELUGU
APTEL 16448
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక



వంటవారు కావలెను
ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో
నూతనంగా ఏర్పాటు చేయుచున్న టిఫిన్ మరియు మినిమీల్స్
హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కల్గిన వంట వారు కావలెను.
కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.
Contact : 9966665060

సంపుటి : 1 సంచిక : 270 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులసెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 14 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 270 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 14 August 2024 PAGES : 8 PRICE : 5/-

## కూటమి ప్రభుత్వంలో నవహారతుల పునరుద్ధరణకు చర్యలు



- 2019కి ముందు వరకు నవహారతులు కొనసాగాయి
- వేల సంఖ్యలో తరలి వచ్చిన భక్తుల కోసం ఆనాడు ప్రత్యేక ఏర్పాట్లు
- వైసీపీ ప్రభుత్వం వచ్చాక హారతులు నిలిపివేశారు
- మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వివరిస్తాం

**అమరావతి**

ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నం వద్ద కృష్ణా, గోదావరి పవిత్ర సంగమం వద్ద మళ్లీ నవ హారతులను ప్రారంభిస్తామని తెలిపారు. 2019కి ముందు వరకు నవహారతులు కొనసాగాయని వివరించారు. వేల సంఖ్యలో తరలి వచ్చిన భక్తుల కోసం ఆనాడు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక హారతులు నిలిపివేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో హారతుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పవిత్ర సంగమం ఘాట్‌ను మంగళవారం నాడు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ, కొలుసు పార్థసారథి పరిశీలించారు. అధికారులతో కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించి మంత్రులు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ... 45 రోజుల సమయం పెట్టుకుని ఇక్కడ హారతులను పునరుద్ధరిస్తామని చెప్పారు. పనులు పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు. దసరా ఉత్సవాల నాటికి హారతులు ప్రారంభం అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. కృష్ణమ్మ హారతులతో - మిగతా3లో



# ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య

### విద్యాశాఖపై సమీక్షలో సీఎం నారా చంద్రబాబు నాయుడు అదేశాలు

- విలువలతో కూడిన నాణ్యమైన విద్య ప్రభుత్వ లక్ష్యం
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పాఠశాల విద్య సిలబస్ లో మార్పులు చేయాలి
- ప్రైవేటు స్కూళ్లతో పోటీ పడేలా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దండి
- బడి ఈడు పిల్లలు బయట ఉండడానికి వీల్లేదు
- ప్రతిభా అవార్డులు, పేరెంట్ టీచర్ మీటింగులు మళ్లీ ప్రారంభించాలి
- జన్మభూమి కార్యక్రమం కింద స్కూళ్ల అభివృద్ధికి ముందుకు వచ్చేవారిని ప్రోత్సాహం

**అమరావతి**

విద్యాశాఖలో సమూల మార్పులు జరగాలని.. ఉత్తమ ఫలితాల సాధన లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పాఠశాల విద్యపై ప్రభుత్వం రూ.32 వేల కోట్లు ఖర్చుచేస్తోందని.. క్షేత్రస్థాయిలో దీనికి తగ్గ ఫలితాలు కనిపించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించాలని అధికారులను ఆదేశించారు. మారుతున్న కాలానికి అగుణంగా, భవిష్యత్ అవసరాలను దష్టిలో పెట్టుకుని సిలబస్ లో మార్పులు చేయాలని సూచించారు. ఇందుకోసం విద్యా రంగ నిపుణులు, మేధావులు, ఆయా రంగాల ప్రముఖులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని సిఎం సూచించారు. వచ్చే 10–20 ఏళ్లకు ఏమి - మిగతా3లో

## వైద్యురాలిపై హత్యాచారం కేసు సీబీఐకి అప్పగింత



- 3 వారాల్లోగా నివేదిక ఇవ్వాలంటూ హైకోర్టు ఆదేశం
- గత ఐదు రోజులుగా దేశవ్యాప్తంగా విధులను బహిష్కరించి నిరసన
- ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటన దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం
- ఐదు రోజులైనా పోలీసుల దర్యాప్తులో పురోగతి లేదు



## పలావు లేదు, బిర్యానీ లేదు...

- చంద్రబాబు మోసం ప్రజలకు అర్థమవుతోంది: జగన్
- హామీలు అమలు చేయకుండా చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నాడన్న జగన్
- గతంలో తాము ఇచ్చిన పథకాలను కూడా అమలు చేయడంలేదని ఆరోపణ
- చంద్రబాబు మోసాన్ని చూస్తున్న ప్రజల్లో ఆగ్రహం రగులుకుంటోందని వ్యాఖ్యలు

**అమరావతి**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నాడని వైసీపీ అధ్యక్షుడు జగన్ విమర్శించారు. చంద్రబాబు బిర్యానీ పెడతానని చెప్పి మోసం చేస్తున్నాడని జనం మాట్లాడుకుంటున్నారని, జగన్ అధికారంలో ఉన్నప్పుడు పలావు పెట్టి బాగానే చూసుకున్నాడని కూడా అనుకుంటున్నారని వివరించారు. కానీ ఇప్పుడు పలావు లేదు, బిర్యానీ లేదు... ప్రజలకు పస్తులు తప్పడంలేదు... చంద్రబాబు చేస్తున్న మోసం ఏంటో - మిగతా3లో

## సెబీ చీఫ్‌ను తొలగించాలి

- 22న కాంగ్రెస్ దేశవ్యాప్త నిరసనలు
- దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా ఆయా నగరాల్లోని ఈడీ కార్యాలయాలను ముట్టడిస్తాం
- అదానీ గ్రూప్ కంపెనీలపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు



## బెయిల్‌ను తిరస్కరించడం ప్రాథమిక హక్కుల ఉల్లంఘనే..!

- సుప్రీంకోర్టు వ్యాఖ్యలు
- బెయిల్ కేసును చట్టం ప్రకారం పరిగణించడం కోర్టు విధి
- బెయిల్ అనేది నియమమని.. జైలు నుంచి మినహాయింపు
- న్యాయస్థానాలు బెయిల్ నిరాకరించడం ప్రారంభిస్తే రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద ఇచ్చిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినట్టే



## ప్రభుత్వం ముందున్న లక్ష్యం

# రాష్ట్ర పునర్నిర్మాణం

- కూటమి నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్.. ఏం చెప్పారంటే..?
- గెలవాలంటే పెద్ద కష్టం కాదు...కానీ హూందా రాజకీయాలు చేద్దామని
- నాటి స్థానిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వ అక్రమాల కారణంగా నాడు ఎన్నికల్లో పోటీకీ దూరంగా టీడీపీ
- గెలుపు కాదు ప్రజల అభిప్రాయలు, విలువలు ముఖ్యమని చంద్రబాబు స్పష్టం
- టీడీపీలోకి వైసీపీ నేతలకు నో ఎంట్రీ
- సీఎం చంద్రబాబు



**అమరావతి**

టీడీపీలోకి వైసీపీ నేతలకు నో ఎంట్రీ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిందని వాళ్ల సొంత లాభాల కోసం వైసిపిని వీడినట్లు షో చేస్తూ టిడిపిలోకి వచ్చేవారితో జాగ్రత్తగా ఉండాలని సీఎం ఆదేశించారు .చిన్న చిన్న నామినేటెడ్ పదవులు పాఠశాల మేనేజ్మెంట్ కమిటీల లాంటి వాటికోసం గానీ నీటిపారుదల సంఘాల అధ్యక్ష పదవుల కోసం గానీ ఇతరత్రా పదవులకోసం గానీ, లోగడ తప్పులు చేసి వాటినుండి తప్పించుకోవడానికి గానీ పార్టీలోకి చేరి మరల వారు ఈ పదవులు పొంది తిరిగి ఆ పార్టీ వారికి అనుకూలంగా ఉంటారని, అటువంటి వారి ఎత్తుగడలు చెల్లవని తేల్చి చెప్పారు. అటువంటి వారిని పార్టీలోకి చేర్చుకోవద్దని కార్యకర్తలను నాయకులను ఆదేశించారు నిజాయితీగా పార్టీలో తిరిగేవారికే పదవులు గాని నాయకత్వం - మిగతా3లో



## ఆదాని.. ప్రధాని మోదీ బినామీ..

- బీజేపీ మైనారిటీల మనోభావాలను దెబ్బ తీసింది
- పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు
- భారత రాజ్యాంగాన్ని బీజేపీ గౌరవించడం లేదు
- బీజేపీ ఏకపక్ష నిర్ణయాలపై దేశ వ్యాప్త పోరాటాలకు సిద్ధం అవుతున్నాం
- వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణ మీద బీజేపీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుంది
- కులగణన అంశంపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ లేవనెత్తింది

# ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య

-మొదటిపేజీ తరువాయి

అవసరమని గుర్తించి బోధిస్తే మంచి ఫలితాలు ఉంటాయని సీఎం అన్నారు. ప్రచార ఆర్భాటం కాకుండా ప్రభుత్వ స్కూళ్లలో మౌళిక సదుపాయాల కల్పనపై దృష్టిపెట్టాలని సీఎం అన్నారు. విద్య ప్రతి ఒక్కరి హక్కు... బడి ఈడు పిల్లలు బయట ఉండడానికి వీల్లేదు అన్నారు. బడిఈడు పిల్లలు బయట ఉండే పరిస్థితి ఉండటానికి వీలు లేదన్నారు. ఈ విషయంలో కఠినంగా ఉండాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రైవేటు విద్యా సంస్థలతో ప్రభుత్వ స్కూళ్లు పోటీ పడాలని.. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. విద్యార్థుల 100 శాతం ఎన్రోల్మెంట్ జరగాలని, గ్రాడ్యుయేషన్ వరకు మానిటరింగ్ జరగాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఏపీఏఆర్ ద్వారా ప్రతి విద్యార్థికి ఐడీ ఇవ్వాలని అన్నారు. ప్రైవేటు స్కూళ్లలో మాదిరిగా ప్రభుత్వ పాఠశాల్లో కూడా పేరెంట్ టీచర్ మీటింగ్ లు పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. కర్నూలు జిల్లాలో వలస కార్మికుల పిల్లలు స్కూళ్లకు దూరం అవుతున్నారని అధికారులు చెప్పగా.. వారిని రెసిడెన్షియల్ స్కూళ్లలో చేర్పించి విద్యను అందించాలని సూచించారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద పెద్ద క్రీడా మైదానాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని పిల్లలను క్రీడలవైపు ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులకు సంబంధించి ఎడ్యుకేషన్ రిపోర్టులతో పాటు స్పోర్ట్స్ రిపోర్ట్స్ కార్డులు కూడా ఇవ్వాలని అన్నారు. జీవో నెంబర్ 117పై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో విద్యా రంగ నిపుణులు, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. స్కూళ్లలో పనిచేస్తున్న ఆయాలకు పెండింగ్ లో ఉన్న జీతాలు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. స్కూళ్లలో ఇంగ్లీషుతో పాటు మాతృభాష తెలుగుకు తగు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం తెచ్చి ప్రోత్సహించింది గత తెలుగుదేశం ప్రభుత్వమేనని గుర్తుచేశారు. గత ప్రభుత్వ విధానాలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పడిపోయాయని.. పెద్ద సంఖ్యలో డ్రాపౌట్స్ పెరిగాయని ఆందోళన వ్యక్తంచేస్తూ.. డ్రాపౌట్స్ అడ్డుకట్టపై దృష్టిపెట్టి సమస్యను పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు రేటింగ్ కూడా ఇవ్వాలని సీఎం అన్నారు. త్వరలో జన్మభూమి 2.0 కార్యక్రమం ప్రారంభిస్తున్నామని.. ఆయా గ్రామాల్లో ఎవరైనా పాఠశాలలు అభివృద్ధి చేయడానికి ముందుకు వస్తే వారిని ప్రోత్సహించాలని అన్నారు. గతంలో జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తుచేశారు. గ్రామాల్లోని ప్రభుత్వ స్కూళ్లలో చదువుకుని ఉన్నత స్థానాలకు వెళ్లిన వారు తమ పాఠశాల అభివృద్ధికి ఆసక్తి చూపుతారని.. అలాంటి వారికి అవకాశం ఇవ్వాలన్నారు. మధ్యాహ్న భోజనం అమలులో లోపాలకు తావులేదని.. పిల్లలకు పెట్టే ఆహారంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, టీచర్ల నుంచి విడివిడిగా ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని అన్నారు. దీని కోసం ఐవిఆర్ఎస్ విధానాన్ని అవలంభించాలని అన్నారు. ఉపాధ్యాయులకు శిక్షణ అందించే డైట్ కాలేజీల్లో ఉన్న పెండింగ్ పోస్టులు భర్తీ చెయ్యాలని సిఎం ఆదేశించారు. టీచర్లకు కూడా నిరంతరం లీడర్ షిప్ ట్రైనింగ్ అందించాలని అన్నారు. పాఠశాలల్లో



జరిగే అంతర్గత పరీక్షల నిర్వహణ నిర్దేశిత ప్రమాణాలతో ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ విద్యాశాఖలో తీసుకువచ్చిన నూతన విధానాలు, సంస్కరణల గురించి ముఖ్యమంత్రికి వివరించారు. ఒక క్లాసుకు ఒక టీచర్ అనే విధానం అమలుచేస్తున్నామని తెలిపారు. టీచర్లపై అనవసరపు ఒత్తిడి తేవడం వల్ల ఉపయోగం ఉండదని.. అందుకే ఉపాధ్యాయులపై యాప్ ల భారం తగ్గించామని వివరించారు. ఇదే సమయంలో విద్యార్థులకు బోధన, నాణ్యత, సేవల విషయంలో మాత్రం ఎక్కడా రాజీ పడడం లేదని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలు, విద్యా రంగం నిపుణులతో మాట్లాడి విద్యా శాఖలో నిర్ణయాలు అమలు చేస్తున్నామని చెప్పారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మెగా టీచర్ పేరెంట్ మీటింగ్ లు నిర్వహించాలని సీఎం అన్నారు. ఆ మీటింగులకు తనతో పాటు ఎమ్మెల్యేలు, మంత్రులంతా హాజరవుతారని తెలిపారు. పాఠశాలల్లో జరిగే అంతర్గత పరీక్షలపై ఏడాది చివర్లో థర్డ్ పార్టీ ద్వారా ఆడిట్ చేయాలని సూచించారు. మొత్తం విద్యా వ్యవస్థను, రోజువారీ వ్యవహారాలను మోనిటర్ చేయడానికి కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య వివరాలను హెల్త్ ప్రోగ్రెస్ కార్డులో నమోదు చేయాలని సీఎం సూచించారు. అంతకు ముందు అధికారులు రాష్ట్ర విద్యాశాఖలో ప్రస్తుత పరిస్థితిని ప్రజంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలో 44,570 ప్రభుత్వ స్కూళ్లు, 813 ఎయిడెడ్ ఉన్నాయని తెలిపారు. పది మంది కంటే తక్కువ విద్యార్థులు ఉన్న స్కూళ్లు 5,520 ఉండగా, 20 మంది కంటే తక్కువ మంది స్టూడెంట్స్ ఉన్న స్కూళ్లు 8,072 ఉన్నాయని తెలిపారు. మొత్తం రాష్ట్రంలోని స్కూళ్లలో 70,22,060 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. అందులో ప్రభుత్వ స్కూళ్లలో 35,13,533 మంది ఉండగా, ఎయిడెడ్ లో 92,579 మంది, ప్రైవేట్ స్కూళ్లలో 34,15,948 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో 1,87,996 మంది టీచర్లు పని చేస్తుండగా, ఎయిడెడ్ లో 3,396 మంది టీచర్లు ఉన్నారన్నారు. 2014-19 మధ్య విద్యావ్యవస్థలో ప్రధానమైన సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రతి ఏటా 4,026 ప్రతిభా అవార్డులు అందించామని, ఇందులో భాగంగా రూ.20 వేలు నగదు, మెడల్, ట్యాబ్ ఇచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం రద్దు చేసిన ఈ కార్యక్రమాన్ని మళ్లీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ఇదొక స్ఫూర్తిగా ఉంటుందని సీఎం చెప్పారు. డ్రాపౌట్స్ గల కారణాలపై లోతైన విచారణ చేసి నివారణపై ఫోకస్ పెట్టి పనిచేయాలని సూచించారు.

**నైపుణ్య గణన కార్యక్రమంపై సమీక్ష**

అనంతరం స్కిల్ డెవల్మెంట్ పై సీఎం సమీక్ష చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న నైపుణ్య గణనపై అధికారులు ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. వివిధ వర్గాల నైపుణ్యాలను లెక్కించి, అవసరమైన శిక్షణ ద్వారా వారికి మంచి ఉపాధి, ఉద్యోగాలు మెరుగైపర్చాలన్నది నైపుణ్య గణన లక్ష్యం. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నైపుణ్య గణన చేపట్టబోతోంది. ఇందుకు రూపొందించిన విధివిధానాలపై అధికారులు సీఎంకు వివరించారు. రాష్ట్రంలో 1.60 కోట్ల కుటుంబాల్లో 3.54 కోట్ల మంది పనిచేసే వయసు ఉన్న ప్రజలు ఉన్నారు, వారి నైపుణ్యాన్ని గణన చేయాల్సి ఉందని తెలిపారు. దీని కోసం 40 వేల మంది ఎన్యుమరేటర్లు అవసరం ఉంటుందని అన్నారు. స్కిల్ గణన కోసం మొత్తం 8 నెలల సమయం పడుతుందని... దీనిలో కేవలం సర్వేకి 55 నుంచి 70 రోజులు పడుతుందని అంచనా వేసినట్లు అధికారులు వివరించారు. బేసిక్ స్కిల్ ప్రొఫైల్, డొమైన్ స్కిల్స్, క్రాస్ ఫంక్షనల్ స్కిల్స్ పై గణన చేయాలని అన్నారు. డోర్ టు డోర్, మీ సేవ కేంద్రాలు, విద్యా సంస్థలు, మొబైల్ యాప్ వంటి 4 విధానాల ద్వారా స్కిల్ సెన్సస్ చేయవచ్చని ప్రతిపాదించారు. ఇప్పటికే ఉన్న నిపుణ అనే పోర్టల్ ద్వారా నైపుణ్య గణన కార్యక్రమాన్ని చేపట్టవచ్చని అధికారులు వివరించారు. పారిశ్రామిక రంగ ప్రతినిధులతో కూడా సంప్రదించి నైపుణ్య గణన కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం సూచించారు. మరికొంత కసరత్తు తరువాత నైపుణ్య గణన కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం చేపట్టనుంది.

# ఆదాని.. ప్రధాని మోదీ బినామీ..

**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై జూన్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో రివ్యూ చేశారని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం అనంతరం షర్మిల మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై చర్చ జరిగిందన్నారు. దేశ వ్యాప్త కార్యాచరణ సిద్ధం చేస్తున్నారని.. అన్ని రాష్ట్రాల పీసీసీ చీఫ్‌ల నుంచి అభిప్రాయాలు తీసుకున్నారని తెలిపారు. సవివరంగా, ప్రజాస్వామ్య బద్ధంగా అందరి అభిప్రాయాలను గౌరవించే సంప్రదాయం ఒక్క కాంగ్రెస్ పార్టీలోనే ఉందన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో జరిగిన పరిణామాలపై చర్చ జరిగిందన్నారు. కులగణన అంశంపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ లేవనెత్తిందని తెలిపారు.

భారత రాజ్యాంగాన్ని బీజేపీ గౌరవించడం లేదని విమర్శించారు. బీజేపీ ఏకపక్ష నిర్ణయాలపై దేశ వ్యాప్త పోరాటాలకు సిద్ధం అవుతున్నామన్నారు. బీజేపీ మైనారిటీల మనోభావాలను దెబ్బ తీసిందన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణ మీద బీజేపీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. వక్ఫ్ చట్ట సవరణతో మైనార్టీల మనోభావాలను దెబ్బతీసేలా చర్యలు తీసుకుందని వ్యాఖ్యలు చేశారు. సెబీ ఆదాని అంశం ఈ సమావేశంలో చర్చకు వచ్చిందన్నారు. సెబీని తన గుప్పెట్లో పెట్టుకొని ఆదానిని కాపాడుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో రాజ్యాంగవ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ పోరాటం చేస్తుందన్నారు. కులగణనపై గ్రామస్థాయిలో పోరాటాలు చేయబోతోందని తెలిపారు. అవినీతిరహిత పాలన అంటూ బీజేపీ గొప్పలు చెబుతోందని.. కానీ ఆదాని - మోడీల అవినీతిని రాహుల్ గాంధీ ఎప్పుడో ఎండగట్టారన్నారు.

ఆదాని.. మోడీ బినామీ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆదానిని కాపాడే విషయంలో మోడీ చేస్తున్న ప్రయత్నాలను ఎండగడతాం. క్షేత్రస్థాయిలోకి మోడీ అవినీతిని తీసుకెళ్లేలా కార్యాచరణ ఉండబోతోందని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. కాగా.. ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఎన్నికల సన్నద్ధత, సంస్థాగత విషయాలు, జాతీయ ప్రాముఖ్యత కలిగిన వివిధ అంశాలపై ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌ఛార్జ్‌లు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సమావేశం చర్చలు నిర్వహించినట్లు తెలుస్తోంది.



# ఏపీలో తిరంగా యాత్ర.. ప్రారంభించిన పురందేశ్వరి

**అమరావతి, ఆగస్టు 13:** బీజేపీ ఎన్డీఏ పక్షాల భాగస్వామ్యంతో తిరంగా యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేవైఎం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా యాత్రను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ.. నేటి స్వాతంత్ర ఫలాలు ఆనాటి నేతల పోరాట ఫలితమన్నారు. ఈ చరిత్ర భవిష్యత్ తరాలకు తెలియచేయాలన్నారు. దేశమంతా విద్యార్థులతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జాతి యావత్తు ఒక పండుగ వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు. పార్టీలకు అతీతంగా దేశమంతా జాతీయ జెండాను ప్రతి ఇంటిపైన ఆవిష్కరించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబును కలసి తిరంగా యాత్ర గురించి వివరించామన్నారు. జాతీయ జెండా చేత బూని తిరంగా యాత్రలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని పురందేశ్వరి వెల్లడించారు. మరోవైపు ఈరోజు ఢిల్లీలోనూ తిరంగా యాత్ర చేమనున్నారు. భారత మండపం నుంచి ధ్యాన్‌చంద్ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. తిరంగా యాత్రలో పలువురు ఎంపీలు పాల్గొననున్నారు. ఆగస్టు 9 నుంచి 15 వరకు ప్రతి ఇంట్లో త్రివర్ణ పతాకం ప్రదర్శించాలని... మువ్వన్నెల జెండాతో సెల్ఫీలను అప్‌లోడ్ చేసేందుకు వెబ్ సైట్ %ఘ్తుతీస్త్రఘ్తుతీఅ-తీఘఅస్త్రు.ఏశీఎ%ను ఏర్పాటు చేశారు. 2022 నుంచి ఈ వెబ్‌సైట్ అందుబాటులో ఉంది. 2022లో 6 కోట్లు, 2023లో 10 కోట్ల మంది సెల్ఫీల అప్‌లోడ్ చేశారు. ఇప్పటికే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ డిస్‌ప్లే పిక్చర్‌ను మార్చి త్రివర్ణ పతాకాన్నిపెట్టారు. నేడు జరిగే త్రివర్ణ బైక్ ర్యాలీలో పాల్గొనాలని దేశంలోని ఎంపీలందరినీ కేంద్ర ప్రభుత్వం కోరింది. నేటి త్రివర్ణ బైక్ ర్యాలీలో పాల్గొనాలని




అన్ని పార్టీల ఎంపీలకు విజ్ఞప్తి చేసింది. ఇది రాజకీయాలకు అతీతమైన అంశమని కేంద్రం పేర్కొంది. గతేడాది 23 కోట్ల ఇళ్లలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసినట్లు కేంద్రం పేర్కొంది.

## వైసీపీ పూర్వవైభవానికి బీజం వేసిన బొత్స విజయం: అంబటి రాంబాబు ఆసక్తికర ట్వీట్!

ఉమ్మడి విశాఖ జిల్లాలో స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో వైసీపీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ విజయం దాదాపు ఖాయం కావడంపై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. 'వైఎస్ఆర్‌సీపీ పూర్వవైభవానికి బీజం వేసిన బొత్స విజయం!' అని ట్వీట్ చేశారు. కాగా, ఈ ఉప ఎన్నికకు దూరంగా ఉండాలని ఎన్డీఏ కూటమి నిర్ణయించిన విషయం తెలిసింది. బొత్సతో పాటు మరో స్వతంత్ర అభ్యర్థి షఫీ ఉల్లా పోటీలో ఉన్నారు.

## ప్రభుత్వం ముందున్న లక్ష్యం రాష్ట్ర పునర్నిర్మాణం

-మొదటిపేజీ తరువాయి

గానీ వస్తుందని రెండు పడవలపై కాలు వేసే వారిని దూరంగా ఉంచాలని, టిడిపిలో ఉంటూ వైసీపీ కోవర్ట్ లుగా పనిచేసే వారిని గుర్తించి వారిని దూరం పెట్టాలని ఆదేశించారు.

విశాఖపట్నం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి దూరంగా ఉండనుంది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయంతో పోటీకి దూరంగా కూటమి నేతలు ఉండనున్నారు. మంగళవారం నాడు టెలికాన్ఫరెన్స్‌లో తన అభిప్రాయాన్ని కూటమి నేతలకు చంద్రబాబు తెలిపారు. చంద్రబాబు అత్యంత హుందాగా వ్యవహరించారని కూటమి నేతలు కొనియాడారు. అధికారంలో ఉండి... గెలిచే అవకాశం ఉన్నా రాజనీతిజ్ఞుడిలా చంద్రబాబు వ్యవహరించారని నేతలు ప్రశంసలు కురిపించారు. గెలవాలంటే పెద్ద కష్టం కాదు...కానీ హుందా రాజకీయాలు చేద్దామని నేతలతో అన్నారు. చంద్రబాబు నిర్ణయాన్ని కూటమి పక్షనేతలు, జిల్లా నేతలు ఆమోదించారు. నాటి స్థానిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వ అక్రమాల కారణంగా నాడు ఎన్నికల్లో పోటీకీ దూరంగా టీడీపీ ఉందని చెప్పారు. అధికార మార్పిడి తర్వాత స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున కూటమి వైపు వచ్చారని వివరించారు. గెలుపు కాదు ప్రజల అభిప్రాయలు, విలువలు ముఖ్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వం ముందున్న లక్ష్యం రాష్ట్ర పునర్నిర్మాణం అన్నివర్గాల అభివృద్ధి అని చంద్రబాబు ఈ సమావేశంలో కూటమి నేతలకు చంద్రబాబు తెలిపారు.

**ఎమ్మెల్యేలు ఓకే చెప్పినా..**

మరోవైపు.. ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో పోటీచేయరాదని టీడీపీ అధినాయకత్వం నిర్ణయించింది. టీడీపీ కూటమి పక్షాల బలం పరిమితంగా ఉండటంతో ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. జీవీఎంసీ కార్పొరేటర్లు, నర్సీపట్నం, యలమంచిలి మున్సిపల్ కౌన్సిలర్లు, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు ఇందులో ఓటర్లు. వీరిలో 60 శాతానికిపైగా వైసీపీ నుంచి గెలిచిన వారే. పోటీ పెడితే.. గెలిపిస్తామని కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు ముందుకు వచ్చినా.. అంత ప్రయాస పడి గెలవాల్సిన అవసరం లేదని నాయకత్వం భావించింది. ఒక ఎమ్మెల్సీ సీటు కోసం అంతమందిని ప్రత్యర్థి పార్టీ నుంచి సమీకరించాల్సిన అవసరం లేదని, దాని వల్ల వచ్చే ప్రయోజనం కూడా లేదని అభిప్రాయపడినట్లు సమాచారం. నామినేషన్ల దాఖలుకు మంగళవారం చివరి రోజు. వైసీపీ అభ్యర్థి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ నామినేషన్ సక్రమమని తేలితే ఆయన ఎన్నిక ఏకగ్రీవమవుతుంది.

**వైసీపీ అభ్యర్థిగా బొత్స నామినేషన్**

స్థానిక సంస్థల కోటాలో ఉమ్మడి విశాఖ జిల్లా ఎమ్మెల్సీ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మూడు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. సోమవారం ఆయన రిటర్నింగ్ అధికారి, విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్‌కు సమర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బలం లేదని తెలిసి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని నిలబెడితే దుశ్చర్య అవుతుందని వ్యాఖ్యానించారు. మొత్తం 838 ఓట్లలో వైసీపీకి 530 ఓట్లు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమానికి అరకు ఎంపీ తనూజరాణి, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, మాజీ మంత్రులు బూడి ముత్యాలనాయుడు, గుడివాడ అమర్, కురసాల కన్నబాబు, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ తదితరులు హాజరయ్యారు. పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి వైవీ సుబ్బారెడ్డి కలెక్టరేట్ ప్రధాన ద్వారం వరకు వచ్చి నాయకులను కలిసి వెళ్లిపోయారు. స్వతంత్ర అభ్యర్థిగా షేక్ సఫీ నామినేషన్ వేశారు.

## పలావు లేదు, బిర్యానీ లేదు...

-మొదటిపేజీ తరువాయి

ప్రజలకు బాగా అర్థమవుతోంది అని జగన్ వ్యాఖ్యానించారు.

జగన్ ఇవాళ తాడేపల్లిలో అనకాపల్లి, మాడుగుల, చోడవరం నియోజకవర్గాల ఎంపీటీసీలు, జెడ్పీటీసీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన పైవ్యాఖ్యలు చేశారు. "ఇవాళ జగన్ అధికారంలో ఉండి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఇవాళ ఇంటికి వచ్చి పథకాలు అందించే పరిస్థితి లేదు. మళ్లీ జన్మభూమి కమిటీలు, టీడీపీ నేతల చుట్టూ తిరగాలి. రైతు భరోసా అందడంలేదు, అమ్మ ఒడి లేదు... విద్యా దీవెన, వసతి దీవెన, సున్నా వడ్డీ, వాహనమిత్ర, ఫీజు రీయింబర్స్ మెంట్, మత్స్యకార భరోసా, ఉచిత పంటల బీమా ప్రీమియం... ఇవేవీ అందడంలేదు. చంద్రబాబు చేస్తున్న మోసాలను గమనిస్తున్న ప్రజల్లో ఆగ్రహం రగులుకుంటోంది. మనం మంచి పనులే చేశాం. ఈసారి ఎన్నికల్లో మనలను గెలిపించేది ఆ మంచి పనులే. కష్టాలు ఎప్పుడూ ఉండవు. గతంలో నన్ను 16 నెలలు జైల్లో పెట్టారు. చీకటి తర్వాత వెలుగు ఎలా ఉంటుందో... కష్టాల తర్వాత విజయం కూడా అలాగే వస్తుంది. ఆ విధంగానే, ఈ ఐదేళ్ల తర్వాత మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే" అంటూ జగన్ పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో నవహారతుల పునరుద్ధరణకు చర్యలు

-మొదటిపేజీ తరువాయి

పాటు, ఆలయం నిర్మాణం కూడా పూర్తిచేస్తామని వివరించారు. మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వివరిస్తామని తెలిపారు. యాభై ఎకరాల భూమిని ఆలయం కోసం సేకరించాలని గతంలో చంద్రబాబు చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు అది అమల్లోకి తీసుకువచ్చి పని చేస్తామని అన్నారు. లంక భూములను కూడా నదికి అటువైపు అభివృద్ధి చేస్తామని తెలిపారు. నదుల సంగమానికి ప్రతీకగా ఎలాంటి ఆలయం కావాలో చర్చిస్తామని తెలిపారు. ఎలాంటి ఆలయాలు అనే దానిపై వేదిక కమిటీ సభ్యులతో చర్చిస్తామని అన్నారు. అన్ని అంశాలు సీఎంకి వివరించి పనులు పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ పవిత్ర సంగమం ఎప్పుడూ భక్తులతో కిటకిటలాడే పుణ్య, పర్యాటక కేంద్రంగా మారుస్తామని వెల్లడించారు. హారతుల నిర్వహణకు నెలకు రూ.11లక్షలు అవుతుందని చెప్పారు. మరోసారి కమిటీతో కూర్చుని ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఆధ్యాత్మిక కేంద్రంగా ఈ ప్రాంతం ఉందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక హారతుల పునరుద్ధరణకు సీఎం ఆదేశించారని అన్నారు. అన్ని శాఖల అధికారులతో దీనిపై సమీక్ష చేశారని అన్నారు. మేజర్‌గా సీఆర్డీఏ నుంచి నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఇతర శాఖల వారిగా బడ్జెట్ ప్రకారం పనులు చేస్తామని వెల్లడించారు. మున్సిపాలిటీ తరఫున శానిటేషన్ చూస్తారని చెప్పారు. ఇక్కడ మంచి ఆలయం కూడా నిర్మిస్తామని అన్నారు. ఈ అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లి త్వరలో పనులు చేపడతామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు.

ఘాట్ ఎత్తు పెంచాలి: మంత్రి పార్థసారథి

ఈ ప్రాంతం ఐకానిక్ ప్రదేశంగా మారే అవకాశం ఉందని మంత్రి పార్థసారధి తెలిపారు. హారతులతో పాటు ఒక ఆలయ నిర్మాణం చేయాలని అన్నారు. పుణ్యక్షేత్రం కారణంగా నిత్యం భక్తుల రద్దీ పెరుగుతుందని చెప్పారు. వరదల సమయంలో తట్టుకునేలా ఘాట్ ఎత్తు పెంచాలని అధికారులను ఆదేశించారు. బోటింగ్ స్పోర్ట్స్ పెడితే ప్రజలను ఆకట్టుకోవచ్చని వివరించారు. నదికి ఇరువైపులా అభివృద్ధి చేస్తే మంచి పర్యాటక ప్రదేశం అవుతుందని చెప్పారు. ఆధ్యాత్మికం, హాలిడే స్పాట్ వల్ల ప్రజలు కూడా ఆదరిస్తారని అన్నారు. గత ప్రభుత్వం ఈ ఘాట్‌ను పూర్తిగా విస్మరించిందని చెప్పారు. ఇప్పుడు కోట్ల రూపాయలతో మళ్లీ పనులు చేయాల్సి వస్తుందని మంత్రి పార్థసారధి పేర్కొన్నారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
ప్రకాశం



# విద్యుత్ బిల్లు ఫోన్ పే ద్వారా చెల్లించవచ్చు

## విద్యుత్‌శాఖ ఎస్ఈ కెవిజి సత్యనారాయణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)

విద్యుత్ బిల్లు ఫోన్ పే ద్వారా కూడా చెల్లించవచ్చని ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యుత్‌శాఖ సూపరింటిండెంట్ ఇంజనీర్ కెవిజి సత్యనారాయణ మంగళవారం ఓ ప్రకటన ద్వారా జిల్లా విద్యుత్ వినియోగదారులకు తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలో ఎ.పి.సి.పి.డి.సి.ఎల్ ముందుంటుందని తెలిపారు. విద్యుత్ బిల్లులు మిగతా అప్లికేషన్స్ ద్వారా కూడా చెల్లింపులు చేయడానికి కూడా ప్రయత్నాలు చేస్తున్నామని జిల్లా ఎస్ఈ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన ఇలానా!

## పాఠశాల పడగొట్టి ఆరోగ్య కేంద్రం నిర్మాణం
## పాఠశాలలో గదులు చాలక ఆరోగ్యాకేంద్రం వరండాలో చదువులు
## గ్రామాలలో ప్రాథమిక విద్య తీరుతో ఆందోళన

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, ఆగస్టు 13)




కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో విద్యాభివృద్ధితో పాటు మౌలిక వసతుల కల్పనకి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం అద్దం పడుతుంది. నాటి కొండపి సమితిలో ప్రస్తుత జరుగుమల్లి మండలం చింతల పాలెంలో అప్పటి మాజీ అటవీ శాఖ మంత్రి నల్లమోతు చెంచురామా నాయుడు తమ గ్రామంలో అయిదు తరగతులకు సరిపడే విధంగా ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేశారని పెద్దలు చెప్తున్నారు. అయితే గత విద్యా వైభవం ఆవిరయి పోయే ప్రమాదం లో పాఠశాల పడిందని చెప్పడం లో అతిశయోక్తి లేదు. ఈ పాఠశాలలో చదువు సంధ్యలు పూర్తి చేసిన ఎందరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారు. అలాంటి ప్రాథమిక పాఠశాల నేడు నాటి వైభవాన్ని కోల్పోయింది. గతం లో ఉన్న ప్రాథమిక పాఠశాల ను తొలగించి నేడు ఆస్థానం లో మండల అభివృద్ధి అధికారి, జిల్లా యంత్రాంగం భారత్ నిర్మాణ సేవా కేంద్రం వై ఎస్ ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణం చేపట్టి పాఠశాలకు గదులు లేకుండా చేశారు. గతం లో ఐదు తరగతులకు తగినన్ని గదులలో జరిగే పాఠశాల నేడు చాలీ చాలని గదులలో నిర్వహించడం తో బాల బాలికలు తమ తమ విద్యాభ్యాసం కోసం తప్పని పరిస్థితుల్లో పాత పాఠశాల గదులు పడగొట్టి నూతనంగా నిర్మించిన భారత్ నిర్మాణ సేవా కేంద్రం వై ఎస్ ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్వహిస్తున్నా అధునాతన భవన వరండాలో (తరువాయి 4లో...)

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల ఉనికి లేకుండా చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా
- జిల్లాలో గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం, నాటు సారా అమ్మకాలు, రవాణాపై ప్రత్యేక నిఘా
- ఎస్పీ ఏ ఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 13)

జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా గట్టి నిఘా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, డ్రగ్స్ లాంటివి సాగు, రవాణా చేయకుండా చూడాల న్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో, వసతి గృహాల్లో కమ్యూనిటీ డ్రైవ్ చేపట్టాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద, సరిహద్దు ప్రాంతాలలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణాపై నిఘా ఉంచాలని, ఎక్కడి నుంచి రవాణా జరిగే అవకాశం ఉందో పరిశీలించి ముఖ్యమైన బ్లాక్ స్పాట్లను గుర్తించాలన్నారు. జిల్లాలో ఎక్కడా గంజాయి సాగు చేయడానికి వీలు లేకుండా చర్యలు చేపట్టాలని, గిద్దలూరు, వై.పాలెం తదితర మారుమూల ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో పలు చోట్ల పోస్టర్లను, ఐఈసీ మెటీరియల్‌ను ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. (తరువాయి 4లో...)

# ఎమర్జెన్సీ లాండింగ్ ప్రాంతంలో తృటిలో తప్పిన ప్రమాదం

## డివైడర్ రాయిని ఢీకొని, కారు బోల్తా
## ఏడుగురికి స్వల్ప గాయాలు
## సంఘటన ప్రదేశాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ దామోదర్





(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 13)

నిత్యం జాతీయ రహదారిపై ఎక్కడ ఒకచోట ప్రమాదాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. డ్రైవర్ల వారి వాహనాలను అతివేగంగా నడపడమే కారణంగా తెలుస్తోంది. తరచూ రోడ్డు ప్రమాదాలకు దారితీస్తున్న 16 వ జాతీయ రహదారిపై సింగరాయకొండ సమీపంలోని ఎమర్జెన్సీ లాండింగ్ ప్రాంతంలో రోడ్డు మధ్యలో ఉన్న రాయిని ఒక కారు ఢీకొన్న సంఘటన్లలో ఏడుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ఎమర్జెన్సీ లాండింగ్ ప్రాంతంలో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ఈ ప్రాంతాన్ని (తరువాయి 4లో...)

# ఇస్రో సైంటిస్టులు మన దేశానికి నిజమైన హీరోలు

## ప్రపంచ అంతరిక్ష ఉత్సవాల్లో పాల్గొన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్
## చంద్రయాన్ 3 విజయంతో ప్రపంచానికి భారత్ సత్తా ఏంటో తెలిసింది
## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



(షణ్ముఖ వెలుగు, తిరుపతి, ఆగస్టు 13)

శ్రీహరికోట సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో జరిగిన ప్రపంచ అంతరిక్ష ఉత్సవాల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నేను శాస్త్రవేత్తను కాదు.. కానీ నన్ను ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. నాకు ఆశ్చర్యం కలిగింది చెప్పుకొచ్చారు. నా జీవితంలో ఏది కోరుకున్నా జరుగుతుందనేది నిరూపితమైంది.. చిన్నప్పటి నుంచి శ్రీహరి కోటకు రావాలని అనుకునే వాడిని.. అది ఇప్పుడు నెరవేరింది.. నేను నెల్లూరులో చదువుకున్నా.. అప్పట్లో ఆర్యభట్ట ఉపగ్రహాన్ని ప్రయోగించారు.. దీనిపై పిల్లల్లో శాస్త్రీయంగా ఎంతో ఆసక్తి ఉండేది.. నేను ఎక్కువగా అంతరిక్షం గురించి మా టీచర్లను అడిగేవాడిని.. దీంతో నన్ను ఆర్యభట్ట సైన్స్ క్లబ్‌కు అధ్యక్షుడిని చేశారని పవన్ చెప్పుకొచ్చారు. ఎన్నో ఇబ్బందులు పడి ఆర్యభట్ట మోడల్‌ను రూపొందించాం.. శాస్త్రవేత్తలు మనిషి రూపంలో ఉన్న దేవుళ్ళు.. కానీ సైన్స్ అండ్ టెక్నాలజీకి బడ్జెట్ తక్కువగా ఉంది.. వేదాల్లో కూడా సైన్స్ చాలా ఉంది.. చాలా మంది (తరువాయి 4లో...)

# ఏ వన్ ఆంధ్ర డాబా పై ఆహార భద్రత అధికారి తనిఖీ

## నోటీసు ఇచ్చి విచారణకు హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశం

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, ఆగస్టు 13)

ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న వావిలేటిపాడు అడ్డరోడ్డు వద్ద నిర్వహిస్తున్న ఏ వన్ ఆంధ్ర డాబా హెూటల్‌లో ఆరోగ్యానికి హాని కలిగించే స్వీట్ లు అమ్ముతున్న హెూటల్ పై ఒంగోలు ఆహార భద్రత అధికారి నరసింహుడు మంగళవారం తనిఖీ చేశారు. ఏవన్ ఆంధ్ర హెూటల్ పై సోమవారం "షణ్ముఖ వెలుగు దినపత్రిక" లో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వ్యాపారస్తుల పై వచ్చిన కథనంతో ఆహార తనిఖీ అధికారి స్పందించి మంగళవారం ఆహార పదార్థాలను పరిశీలించారు. హెూటల్‌లో నాణ్యత లేని, అపరిశుభ్ర, వాసన వస్తున్న స్వీట్స్ విక్రయించడంపై ఆహార తనిఖీ అధికారి హెూటల్ నిర్వాహకుని ప్రశ్నించి సమాధానం కోరారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతూ వాసన వస్తున్న లడ్డు విక్రయించే నిర్వాహకులు తగిన ఆహార భద్రత నియమాలు పాటించడం లేదని గుర్తించి విచారణ కి హాజరైన సంజాయిషీ ఇచ్చుకోవాలని ఆయన హెూటల్ నిర్వాహకులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్య భద్రత, సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు ప్రబలకుండా (తరువాయి 4లో...)




వెలుగు

ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులు

వాసన వస్తున్నా..విక్రయిస్తున్న నిర్వాహకులు
పట్టించుకోని ఆహార భద్రత అధికారులు

ప్రజల ఆరోగ్య భద్రత, సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని (తరువాయి 4లో...)

www.shanmukhavelugu.com
12 Aug 2024 - Page 3

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల ఉనికి లేకుండా చర్యలు చేపట్టాలి



ఏ ప్రాంతంలో, ఏ మెడికల్ షాపులో ఎక్కువగా మత్తు సంబంధిత మెడిసన్ అమ్మకాలు జరుగుచున్నాయో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు నిఘా ఉంచాలని, అలాగే ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు సంబంధిత మెడిసిన్‌ను అమ్మరాదని ఈ విషయాలపై సంబంధిత మెడికల్ షాపు వారికి అవగాహన కల్పించడంతో పాటు మెడిసన్ అమ్మకాలు, కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్స్ పక్కాగా నిర్వహించేలా డ్రగ్స్ కంట్రోల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్ దామోదర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా గంజాయి, డ్రగ్స్ వినియోగం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. డ్రగ్స్ సరఫరా, వినియోగం కూడా శిక్షార్హమేనన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం, నాటు సారా అమ్మకాలు, రవాణాపై పెద్ద ఎత్తున నిఘా పెట్టామన్నారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. డ్రగ్స్ పంపిణీ చేసే పెడ్లర్స్ ను గుర్తించి వారిపై కఠిన కేసులు నమోదు చేస్తున్నట్లు ఎస్పీ గారు తెలిపారు. పోలీస్, విద్య, మెడికల్, రెవిన్యూ అధికారులతో ప్రత్యేక బృందంగా ఏర్పాటుచేసి పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన శిక్షలుపై విస్తృత అవగాహనకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో మైనింగ్ పనుల కొరకు ఇతర ప్రాంతాల నుండి కూలీలు జిల్లాకు వస్తుంటారని, సంబంధిత పరిశ్రమల యాజమాన్యం వారిని సమన్వయము చేసుకొని కూలీల పై నిఘా ఉండేలా మైనింగ్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో గత నెల జులై మాసంలో 4 అక్రమ గంజాయి రవాణా కేసులను నమోదు చేసి 19 మందిని అరెస్ట్ చేసి 43.4 కేజీల గంజాయిని సీజ్ చేయడం జరిగిందని, అలాగే ఈ నెలలో 1 కేసును నమోదు చేసి 5మందిని అరెస్ట్ చేసి 5 కేజీల గంజాయిని సీజ్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావు, డిటిసి సుశీల, ఒంగోలు ఆర్డిఓ సుబ్బా రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ సురేష్ కుమార్, వ్యవసాయ శాఖ జె. డి శ్రీనివాస్, మైనింగ్ శాఖ డీడీ జగన్నాధ రావు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ లక్ష్మా నాయక్, డ్రగ్స్ కంట్రోల్ ఏడీ జ్యోతి, వివిధ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 13)**

పట్టణంలోని తహసీల్దార్ ఆఫీస్ ఆవరణలో ఉన్న విశ్రాంత ఎన్జీవో భవనం నందు ప్రపంచ యువజన దినోత్సవం సందర్భంగా సోమవారం రాత్రి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ యువజన దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గొటికి రవీంద్రారెడ్డి, రెడ్డి మల్లారెడ్డి, శివటీచర్, బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు పాల్గొని మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. భవిష్యత్తులో యువత మంచి సమాజ సేవకులుగా ముందు ఉండాలని కోరారు అప్పుడే ప్రపంచం దేశం కుటుంబం బాగుపడతాయన్నారు. స్వచ్ఛందంగా సేవ చేస్తున్న సామాజిక కార్యకర్తలకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి భారతరత్న ఇవ్వాలనే ప్రచారంలో భాగంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటాలతో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దివ్య ఫ్లెక్సీ వ్యవస్థాపకులు డాక్టర్ లొక్కు శరత్ బాబు, సంజీవిని ఆశ్రమం వ్యవస్థాపకులు ఓ రాజశేఖర్, మేమున్నాం సేవా సమితి రక్తదాత చల్లా అశోక్ రెడ్డి, ముళ్లపాడు హై స్కూల్ విద్యార్థి బాల కళాకారుడు తొలిచూరి సాయి, బ్లాక్ బెల్ట్ నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ కరాటే విజేత హేమలత, చిన్ని సేవా సంస్థ వ్యవస్థాపకులు మాగులూరి శ్రీకాంత్ లను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల బిజెపి రూరల్ అధ్యక్షులు కాకనూరి తిరుపాలరెడ్డి కరాటి మాస్టారు శ్రీనివాసులు, కొమ్మునూరు సర్పంచ్ కర్నాటి రామసుబ్బారెడ్డి, విశ్రాంత ఎన్జీవో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ వన్ ఆంధ్ర డాబా పై ఆహార భద్రత అధికారి తనిఖీ








అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నా క్షేత్ర స్థాయిలో నిర్వాహకులు తగిన చర్యలు తీసుకోవడంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. 16 వనంబర్ జాతీయ రహదారి పక్కన టంగుటూరు సింగరాయకొండ మధ్య లో నిర్వహిస్తున్న డాబాలలో నాసిరకం ఆహార పదార్థాలు ప్రజల ఆరోగ్యంతో ఆటలు ఆడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని. నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వాసన వస్తున్న లడ్డు గురించి నిర్వాహకులను ప్రశ్నిస్తే దానికి తగిన సమాధానం చెప్పక పోగా మీకు కావాలంటే తీసుకోండి లేదంటే ఎవరికి ఫిర్యాదు చేస్తారో చేసుకోండి అని బెదిరించడం సరి కాదని ఆయన హెచ్చరించారు. ఎక్కడైన నాసిరకం, అనారోగ్యకరమైన ఆహార పదార్థాలను విక్రయిస్తే వెంటనే ఆహార తనిఖీ అధికారులకు ఫిర్యాదు చేయాలని ప్రజలను ఆయన కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన ఇలానా!






చదువులు కొనసాగించే పరిస్థితి ఏర్పడడం ఎటువంటి అభివృద్ధి అనేది మండల పరిషత్ అధికారులు చెప్పాలి. నాడు నేడు కార్యక్రమం చేపట్టిన గత ప్రభుత్వానికి చింతల పాలెం ప్రాథమిక పాఠశాల అభివృద్ధి గుర్తుకు రాలేదేమో నాటి పాఠశాల భావనాలను పడగొట్టి అదే ప్రదేశం లో ఆరోగ్య కేంద్రం ఏవిధంగా నిర్మిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. విద్యాభ్యాసం జరగాల్సిన విద్యాలయం ప్రాంగణంలో ఆరోగ్య కేంద్రం నిర్మాణం ఎటువంటి అభివృద్దో అధికారులు చెప్పాలి. పాఠశాల పడగొట్టి ఆరోగ్య కేంద్రం ఏవిధంగా నిర్మించారో గాని విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రస్తుతం పాఠశాల నిర్వహణలో ఉన్న ప్రాంగణం లో అయినా తరగతి గదులు ఏర్పాటు చేశారా అంటే అదీ లేదు. నిత్యం పాఠశాలకు వచ్చే విద్యార్థినీ, విద్యార్థులు తమ చదువు కొలువు కొరకు పాఠశాల పడగొట్టి నిర్మించిన ఆరోగ్య కేంద్రం వరందనే దిక్కు అన్నట్లుగా చదువులు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసే పేద కుటుంబాల విద్యార్థినీ,విద్యార్థులకు ఇలాంటి పరిస్థితి ఆజాది కా అమృత్ కాలంలో ఎదురు కావడం ఆందోళన కలిగిస్తుంది.

# ఎమర్జెన్సీ లాండింగ్ ప్రాంతంలో తృటిలో తప్పిన ప్రమాదం




ప్రమాద ప్రదేశంగా( బ్లాక్ స్పాట్ గా ) పోలీస్‌లు గుర్తించారు. ఈ ప్రాంతంలో ప్రత్యేక సైన్ బోర్డులు, స్టిక్కర్‌లు, రోడ్డు ప్రమాద నివారణకు చేపట్టాల్సిన అవసరం ఆయన చర్యలు చేపట్టారు. సరిగ్గా ఎమర్జెన్సీ లాండింగ్ ప్రాంతంలోకి వచ్చేసరికి వాహనాలు ప్రమాదానికి గురవుతూనే ఉన్నాయి. ఇక్కడ మానవ తప్పిదాలు, వాహన చోదకుల తప్పిదాలు, స్పష్టంగా కన్పించడంతో ప్రమాద రహిత ప్రదేశంగా చర్యలు తీసుకోవడంలో జిల్లా పోలీస్‌లు ముందుకు అడుగులు వేస్తున్నారు. జిల్లా ఎస్పీ దామోదర్ సింగరాయకొండ సర్కిల్ పోలీస్ అధికారి తో పాటు స్టేషన్ ఎస్సై తో ఎమర్జెన్సీ లాండింగ్ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. స్థానిక పోలీస్ అధికారులకు తగిన సూచనలు చేశారు. ఎమర్జెన్సీ లాండింగ్ ప్రాంతంలో మంగళవారం తెల్లవారు ఝామున ఎ పి 37 సి డబ్ల్యూ 2737 వాహనం తిరుపతి నుండి నరసాపురం వెళ్తుండగా ప్రమాద వశాత్తూ ఎమర్జెన్సీ లాండింగ్ వద్ద రోడ్డుకు అడ్డంగా ఉన్న పెద్ద రాయిని ఢీకోవడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.తిరుపతి నుండి వస్తు ప్రమాదానికి గురైన వాహనంలో ఉన్న వారి ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఈ ప్రమాదంలో టెంపాలో ఉన్న 12 మందిలో ఏడుగురికి స్వల్ప గాయాలయ్యాయి. గాయాలైన వారిని చికిత్స నిమిత్తం ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘన జరిగిన వెంటనే సింగరాయకొండ పోలీస్‌లు, హై వే మొబైల్ సిబ్బంది చేరుకుని ట్రాఫిక్ నియంత్రణ చేపట్టడంతో పాటు అవసరమైన సహాయక చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాలతో సింగరాయకొండ సిఐ చావా హాజరత్తయ్య, ఎస్ఐ తుళ్లూరు శ్రీరాం, ఎఎస్ఐ మహబూబ్ భాష, సిబ్బంది చర్యలు చేపట్టారు.

# ఇస్రో సైంటిస్టులు మన దేశానికి నిజమైన హీరోలు

యువకులు ఇసురు నుంచి స్ఫూర్తి పొందుతున్నారని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఇక, నేను కూడా షార్ కేంద్రం నుంచి స్ఫూర్తి పొందానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ అన్నారు. మన ఇస్రో శాస్త్రవేత్తలు కూడా ఎంతో కష్టపడి విజయాలు సాధిస్తున్నారు. ఎన్ని సార్లు అపజాయాలు ఎదుర్కొన్నారు.. కానీ ఇప్పుడు ఒకే రాకెట్ నుంచి వందకు పైగా ఉపగ్రహాలు పంపుతున్నారు. చంద్రుడుపైకి కూడా ఉపగ్రహాలు పంపి మన ప్రతిభను చాటారు. డాక్టర్ అబ్దుల్ కలాం చెప్పినట్టు చిన్న ఆశలు పెట్టుకొని వాటిని సాధించేందుకు ప్రయత్నించాలి.. నాకు కూడా నా దేశం నెంబర్ వన్ గా ఉండాలనేది కోరిక.. విక్రం సారాభాయ్‌తో పాటు ఎందరో శాస్త్రవేత్తలు భారత అంతరిక్ష రంగ అభివృద్ధికి కృషి చేశారని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం మనం విదేశాలకు చెందిన ఉపగ్రహాలను ఇక్కడి నుంచి ప్రయోగిస్తున్నాం.. భారత దేశానికి కీర్తి ప్రతిష్టలు తెస్తున్న ఇస్రోకు హ్యాట్సాఫ్.. ఇస్రో శాస్త్రవేత్తలు కంటికి కనిపించే దేవుళ్ళు అని పవన్ కళ్యాణ్ తెలిపారు. అలాగే, ఇస్రోలో పని చేసే ప్రతి సైంటిస్ట్ కు నా సెల్యూట్ అని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. మనం సినిమా హీరోలకు కొట్టే చప్పట్లు కంటే ఇస్రో సైంటిస్టులను చప్పట్లతో ముంచెత్తాలన్నారు. ఇస్రో సైంటిస్టులు మన దేశానికి నిజమైన హీరోలు అని కోనియాడారు. రాకెట్ ప్రయోగాలు జరిగేటప్పుడు శాస్త్రవేత్తలపై ఎంతో ఒత్తిడి ఉంటుంది. చంద్రునిపైకి విజయవంతంగా ఉపగ్రహాలను పంపి ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఇస్రోకు నిజంగా మనమందరం రుణపడాలి అని ఆయన పేర్కొన్నారు. హాలీవుడ్ లో తీసే సినిమా ఖర్చు కన్నా తక్కువ ఖర్చుతో చంద్రయాన్ రాకెట్ ప్రయోగం జరిగిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.





# పారిశుధ్య కార్యక్రమం చేపట్టిన సిఎస్‌పురం

## పంచాయతీ సెక్రటరీ సింగంపల్లి రాంప్రసాద్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13**

సిఎస్పురం సర్పంచ్ ఆధ్వర్యంలో సిఎస్పురం గ్రామ ప్రజలు ఫిర్యాదు ఫిర్యాదు మేరకు సిఎస్పురం గ్రామపంచాయతీ వడ్డేపాలెం నందు నిన్న కురిసిన వర్షానికి రోడ్ల సైడ్ కాలువలలో పేరుకుపోయి ఉన్న చెత్త మట్టి బురద తీయడం జరిగింది. ఈ కార్యక్రమం చేపట్టిన సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి, మండల అధ్యక్షులు టిడిపి వెంకటాద్రి, శానిటేషన్ సిబ్బంది ఎస్టి స్కూల్ చైర్మన్ సురేష్, పంచాయతీ సెక్రటరీ సింగంపల్లి రాంప్రసాంద్, సచివాలయం సిబ్బంది గ్రామంలో సమస్యలు పరిష్కరించినందుకు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





# విజేతలకు ప్రోత్సాహక ప్రతిభా పురస్కారాలు అందజేస్తాం

## జనసేన నాయకులు గునుకుల కిషోర్

## ఎస్వీయూ పరిధిలో ఉన్న కళాశాలపై చర్యలు తీసుకోండి

### ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, ఆగస్టు 13)

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ పరిధిలో ఉన్న ఎంసీఏ, ఎంబీఏ ప్రైవేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్ తెలిపారు. మంగళవారం ఎస్వీయూ ఉపకులపతి అప్పారావుకు వినతి పత్రం అందజేశారు. కళాశాలకు హాజరు కాకుండా బయట ప్రాంతాల్లో ఉద్యోగం చేసుకుంటూ పరీక్ష కేంద్రానికి నేరుగా హాజరయ్యి పరీక్ష రాసి సర్టిఫికెట్లు పొందు తున్నారని హేమాద్రి యాదవ్ ఆరోపించారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వి యూనివర్సిటీ ఏపీ స్టూడెంట్స్ జేఏసీ అధ్యక్షులు మల్చి ఉపేంద్ర, , యూనివర్సిటీ ఏపీ స్టూడెంట్స్ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## పక్షవాతంతో ఇబ్బంది పడుతున్న కుటుంబానికి మేము సైతం ద్వారా చేయూత



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 13)

ఒంగోలులోని సుజాతనగర్ 10వ లైన్‌లో నివసిస్తున్న నాగేశ్వరరావు అనే వ్యక్తికి మేము సైతం ఆధ్వర్యంలో ఎస్ ఎల్ జి గ్రూప్ అధినేత మల్లిడి వీర రాఘవరెడ్డి సహకారంతో నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది. మేము సైతం ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ నాగేశ్వరావు అనే వ్యక్తికి నాలుగేళ్ల క్రితం పక్షవాతం వచ్చి ఇంట్లోనే ఉంటున్నాడు. అతని భార్య నాలుగు ఇళ్లల్లో పాచి పని చేస్తూ భర్తను చూసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది.గవర్నమెంట్ ద్వారా వచ్చే పెన్షన్ మందులకే సరిపోతున్నాయి. తినడానికి కూడా ఒక్కొక్కసారి ఇబ్బంది పడుతున్నామని, మా దృష్టికి రాగా మేము వెంటనే కొంతమంది దాతలను సంప్రదించగా బండారు వెంకటరమణ ద్వారా రాజమండ్రి వాస్తవ్యులు ఎస్ఎల్‌జీ గ్రూప్ అధినేత మల్లిడి వీర రాఘవరెడ్డి స్పందించి నిత్యావసర సరుకులు మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్-ఎల్‌జి గ్రూప్ సభ్యులు జయరాం, కిషోర్, లెక్చరర్ రఘునాథ్, భూపతి రమేష్, యాదల సుధీర్, బైక్ మెకానిక్ శివ, తదితరులు పాల్గొన్నారు.

## జనరేట్ యువర్ బిజినెస్, స్టార్ట్ యువర్ బిజినెస్ పై ఉచిత శిక్షణ

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 13)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు, వ్యాపార నిర్వహణ శక్తి సామర్థ్యం పై ఆగస్టు 19వ తేదీ ప్రభుత్వ బాలికల ఐటీఐ కళాశాల, ఒంగోలు నందు నుంచి ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలోని ప్రభుత్వ బాలికల ఐటీఐ కళాశాల, ఒంగోలు నందు ఈ నెల 19వ తేదీ నుంచి ఎనిమిది రోజులు పాటు(8), జనరేట్ యువర్ బిజినెస్ , స్టార్ట్ యువర్ బిజినెస్ పై ఉచిత శిక్షణ నిర్వహించనున్నామని, రవి తేజ యాదవ్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ప్రకాశం జిల్లా తెలిపారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా జరిపే ఈ శిక్షణకు ఎనిమిదో తరగతి పాస్ ఆర్ ఫెయిల్ ఆసక్తి విద్యార్హత ఉన్న కనీస వయస్సు: 18 నుండి 40 సంవత్సరాల వయసు కల యువతీ, యువకులు ఏదైనా వ్యాపారం ప్రారంభించాలానే, ఆసక్తి, ఆలోచన కలిగిన వారు దరఖాస్తు చేయాలని కోరారు. వ్యాపార నిర్వహణ శక్తి సామర్థ్యాలు, ఔత్సాహిక పారిశ్రామికవేతగా ఎదగడానికి కావల్సిన మెళకువలు, వ్యాపారం చేసుకునేందుకు కావల్సిన విధి విధానాలు అనే అంశంపై శిక్షణ, వ్యాపార అభివృద్ధిలో మార్కెటింగ్, కొనుగోలు, స్టాక్ నియంత్రణ, ఖాతా పుస్తకాలు నిర్వహణ, వ్యాపార ప్రణాళిక, ఉత్పాదక అంశాలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ ఇస్తామన్నారు. ఇతర వివరాలకు 9160797311, 7989244381 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పరిశీలన







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 13)

78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ లు స్వయంగా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా జిల్లా అధికారులను ఆదేశించారు. ఇందుకు వేదిక అయిన పోలీసు పరేడ్ గ్రౌండ్‌ను మంగళవారం ఆమె సందర్శించి ఈ దిశగా చేస్తున్న ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణలతో కలిసి పరిశీలించారు. ఈ వేడుకలలో పాల్గొనేందుకు, వీక్షించేందుకు వచ్చే వారి హోదాను, సంఖ్యను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేయాలని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రొటోకాల్ కచ్చితంగా పాటించాలని అన్నారు. కార్యక్రమ నిర్వహణలో సమన్వయలోపం లేకుండా చూసుకోవాలని చెప్పారు. అతిధులకు సీట్ల కేటాయింపు, వాహనాల పార్కింగ్, భద్రత ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వేడుకలను వీక్షించేందుకు వచ్చే వారికి తాగు నీరు, ఇతర స్నాక్స్ అవసరమైన స్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. పోలీసు కవాతు, శకటాల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్ధిష్ట సమయం ప్రకారం జరిగేలా పర్యవేక్షించాలన్నారు. ఆయా శాఖల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలను తెలియజేసేలా స్టాల్స్ ఉండాలని, ఈ దిశగా వీటి ఏర్పాట్ల విషయంలో శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. అధికారులతో సమన్వయం చేసుకొని వేడుకలను విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వేడుకలకు అతిధులు, ప్రముఖులు, విద్యార్థులు హాజరవుతున్నందున అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా చూడాలని, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారి వెంట ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, డిఆర్ఓ విశ్వేశ్వరరావు, ఒంగోలు ఆర్‌డిఓ సుబ్బారెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

## భారతదేశానికి ఒక మొక్క బహుమతిగా ఇద్దాం

### ఎన్ఆర్ఐ ఆణిముత్యం నందకిషోర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, ఆగస్టు 13)

మండలంలోని అంబూరు పంచాయతీకి చెందిన ఆణిముత్యం నంద కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి స్వాతంత్ర దినోత్సవ నాడు కాగితం, ప్లాస్టిక్‌తో చేసిన మిలియన్ల కొద్ది భారత జాతీయ జెండాలు చెత్తగా మన రోడ్లపై వెలుస్తున్నాయి. ఇది మన జాతీయ జెండాను అగౌరవపరుస్తుంది. అలాగే మన గ్రహంపై కాగితం, ప్లాస్టిక్ వ్యర్థాలను పెంచుతుంది. ఆగస్టు 15 తర్వాత. మీరు జెండాను, ఒక మట్టి కుండలో నాటవచ్చు. జెండా యొక్క గౌరవాన్ని ఉంచడానికి అది నెమ్మదిగా ఒక మొక్కగా పెరుగుతుంది ఈ జెండాను జైపూర్‌లోని సంగనేర్‌కు చెందిన కళాకారుల చేత పత్తి, మొక్కగా పెరిగే విత్తనాలతో తయారు చేసి భారతీయ జెండాలతో ముందుకు తీసుకువచ్చారన్నారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లడుతూ అద్భుతమైన ఆలోచన సీడ్ పేపర్ ప్లాంటబుల్ జెండాలను పంపిణీ చేయడం అనేది స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడానికి ఆలోచనాత్మకమైన, పర్యావరణ అనుకూల మార్గం ప్లాస్టిక్ వాడకం నిషేదించే దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్న తరుణంలో అంబూరు ఆణిముత్యం నందకిషోర్ రెడ్డి యువతలో చైతన్యం తెచ్చి పిల్లలు ప్లాస్టిక్ వాడకుండా జైపూర్ నుంచి సీడ్ ఫ్లాగ్స్ తెప్పించి వాటిని విద్యార్థులకు పంపిణీ చేసి తిరిగి వాటిని పడేయకుండా మొక్కల రూపంలో పెంచుకునే విధంగా నూతన ఆలోచన విధానం ఎంతో గొప్పదని, యువత ప్రతి ఒక్కరు మేల్కొని పర్యవరణమును రక్షించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కొనియాడారు. అంతేగాక ఈ విధమైన కార్యక్రమాలను చేపట్టి యువతకు ఆదర్శ ప్రాయంగా నిలవాలని అభినందించారు. అలాగే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, స్వేచ్ఛ, వృద్ధికి బీజాలు వేసి మీ ప్రియమైన వారికి, సహోద్యోగులకు, కమ్యూనిటీ సభ్యులకు సీడ్ పేపర్ నాటగల జెండాలను పంపిణీ చేయాలన్నారు. అనంతరం ఆణిముత్యం నంద కిషోర్‌రెడ్డి మాట్లడుతూ జైపూర్‌లోని సంగనేర్‌కు చెందిన నైపుణ్యం కలిగిన కళాకారులచే రూపొందించబడిన ఈ వినూత్న జెండాలు వ్యర్థ పత్తితో తయారు చేయబడ్డాయన్నారు. వీటిలో బంతిపువ్వు గింజలతో, పండ్ల మొక్కలు, తులసి మొదలగు మొక్కలు జెండాను మట్టిలో కట్ చేసి వేసినప్పుడు అవి మొక్కగా మారతాయన్నారు. వాటి నుంచి పువ్వుల మొక్కలుగా, పండ్ల మొక్కలు పలు రకాల చెట్లు మొలుస్తాయి అని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం నిషేదం వలన అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని పర్యావరణం కాపాడాలనే సంకల్పంతో మొదటి ప్రయత్నంగా వరదయ్యపాలెం మండలంలోని ఆరు హైస్కూళ్లకు, జూనియర్ కాలేజీ విద్యార్థులకు పంపిణీ చేసే విధంగా నా వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు. మొక్కలు నాటడం పర్యావరణాన్ని రక్షించడం మన అందరి బాధ్యత అని కోరారు. ఈ ఎకో-ఫ్రెండ్లీ చొరవలో చేరడానికి ఇతరులను ప్రోత్సహించడానికి ఈ సంస్కరణను ఉపయోగించడానికి సంకోచించకండి అని తెలిపారు..

## నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయవిక్రయాలపై కఠిన చర్యలు

### ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 13)

పర్యావరణ పరిరక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన నిషేధిత కాలుష్య కారక ప్రమాణాలను నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో కఠినంగా అమలు చేస్తున్నామని, అందులో భాగంగా కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజ ఆదేశాల మేరకు నగర వ్యాప్తంగా ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయవిక్రయాల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య తెలియజేసారు. డాక్టర్ ఆధ్వర్యంలో నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై స్థానిక స్టోన్ హౌస్ పేట, పప్పుల వీధి, రేబాల వారి వీధి ప్రాంతాల్లోని పలు దుకాణాల్లో మంగళవారం తనిఖీలు నిర్వహించి ట్రేడ్ లైసెన్సులను పరిశీలించారు. వివిధ దుకాణాల నుంచి 200 వందల కేజీల నిషేధిత ప్లాస్టిక్‌ను స్వాదీనం చేసుకుని దుకాణాల నిర్వాహకులను హెచ్చరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై దాడులు నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ విక్రయాలపై సమీప సచివాలయం లేదా కార్పొరేషన్ లో సమాచారం అందించాలని కోరారు. కాలుష్యకారకమైన ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలంతా అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రతిఒక్క వినియోగదారుడూ బాధ్యతగా వ్యవహరిస్తూ, వస్తువులను తెచ్చుకునేందుకు తమ వెంట జౌళి, నార, గుడ్డ సంచులను మాత్రమే ఉంచుకోవాలని డాక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్ వైజర్లు, ఇన్స్పెక్టర్లు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మంత్రి హాజరు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 13)

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నెల్లూరు పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆగస్టు 15వ తేదీ ఉదయం 9 గంటలకు జాతీయ జెండా ఎగరవేసి వందన స్వీకరణ చేస్తారని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ తెలిపారు. అనంతరం మంత్రి సందేశం, ప్రజాప్రతినిధులు, సమరయోధులు, వివిధ రంగాలలో సేవలందించిన ప్రముఖుల పరిచయ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఉదయం 9.30 గంటలకు ప్రచార శకటాల ప్రదర్శన, 10 గంటలకు విద్యార్థినీ, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, 11 గంటలకు విశిష్ట సేవలందించిన అధికారులు, ఉద్యోగులు, సేవాసంస్థలకు ప్రశంసాపత్రాలు ప్రదానం చేస్తారాన్నారు.వివిధ శాఖలు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను సందర్శిస్తారని కలెక్టర్ తెలిపారు. పోలీసుపరేడు మైదానంలో జరిగే పతాకావిష్కరణ కార్యక్రమానికి ప్రభుత్వ ఉద్యోగులు హాజరుకావాలని కలెక్టర్ కోరారు. అలాగే ఉదయం 7.30 గంటలకు కలెక్టరు కార్యాలయంలో జరిగే పతాకావిష్కరణ కార్యక్రమానికి కలెక్టర్ కార్యాలయ, కలెక్టరేట్‌లోని కాంపౌండ్ కార్యాలయ అధికారులు, సిబ్బంది హాజరుకావాలని తెలిపారు.





## రెవెన్యూ సదస్సులకు మండల ప్రత్యేకాధికారుల నియామకం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 13)

జిల్లాలో త్వరలో జరగనున్న రెవెన్యూ సదస్సులకు మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ, భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిల్లావ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు జిల్లా కలెక్టర్ జిల్లా, డివిజన్‌స్థాయి అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించారు. ఈ మేరకు గ్రామాల్లో సదస్సుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించడంతో పాటు రెవెన్యూ సదస్సులను విజయ వంతం చేయాలని ప్రత్యేకాధికారులను కలెక్టరు ఆదేశించారు. ఈ మేరకు రెవెన్యూ సదస్సుల రిపోర్టును ప్రతిరోజూ జిల్లా కలెక్టరేట్‌కు, సిసిఎల్‌ఎకు పంపాలని సూచించారు.

# అపరచాణిక్యుడు, ప్రేమ స్వభావి, ఆపద్బాంధవుడు గొంజి మస్తాన్






(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి, ఆగస్టు 13)
తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం కల్లూరు పంచాయతీ కల్లూరు కండ్రికలో జన్మించిన గొంజి మస్తాన్ చిన్నప్పటి నుంచి స్నేహ స్వభావి, ఆపద్బాంధవుడు, అన్నా ఆపద అంటే ఆదుకునే వ్యక్తిత్వం గల వ్యక్తి గొంజి మస్తాన్. చిన్నప్పటి నుంచి గ్రామంలో గాని, బయట గాని, అందర్నీ కలుపుకొని, ప్రతి ఒక్కరూ నా చుట్టం నా బంధువులు అని కలుపుగోలు తనంగా వ్యవహరించే ఉన్నతమైన వ్యక్తి గొంజి మస్తాన్. గ్రామంలో ఏ చిన్న సమస్య ఉన్న ఆ సమస్య తనది అనుకుని తన వంతు సహాయం చేస్తూ ఎవరిని మెప్పించకుండా తన పని తను చేసుకుంటూ ముందుకు వెళ్లే వ్యక్తిత్వం గల వ్యక్తి గొంజి మస్తాన్‌ది. స్కూలు కాంపౌండ్ గోడ కోసం గత ప్రభుత్వ హయాంలో కొన్ని స్కూళ్లు నాడు- నేడు పథకం కింద రూపురేఖలు మారుతున్న సమయంలో 30 ఏళ్ల నుంచి ప్రహరీ గోడ లేని కల్లూరు కండ్రిగ గ్రామంలోని స్కూల్ ఆర్ అండ్ బి రోడ్డుకి ఆనుకొని ఉన్నందున ఎక్కువ ప్రమాదాలు జరగతాయని ముందస్తు జాగ్రత్తతో టాటా స్టీల్ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి ఆ స్కూలుకు నాలుగు పక్కల కాంపౌండ్ వాళ్లను మంజూరు చేపించి దగ్గరుండి మరీ కట్టించి పూర్తి చేయించాడు. కంపెనీ యాజ మాన్యంతో మాట్లాడి స్కూలుకు సౌండ్ సిస్టం, కంప్యూటర్ ఇప్పించాడు. స్కూల్ ఉపాధ్యాయులతో మాట్లాడి పిల్లల చదువు విషయంలో ఉపాధ్యాయులు కచ్చితంగా చొరవ తీసుకొని పిల్లలకు మంచి చదువు, నడవడిక, మంచి పద్ధతులు, ఇప్పటినుంచే అల వాటు అయ్యేలా చేయాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఎలిమెంటరీ స్కూలు చుట్టూ పిచ్చి చెట్లను తొలగించడంలో తన వంతు పాత్ర పోషించారు. కల్లూరు కండ్రిగ గ్రామంలో ఉన్న ఎలిమెంటరీ స్కూల్ కాంపౌండ్ కు చుట్టుపక్కల మొలిచిన పిచ్చి చెట్లను జెసిపి ని తెప్పించి స్కూలు చుట్టూ పిచ్చి చెట్లను తొలగించి శుభ్రం చేయించారు. కల్లూరు కండ్రికలో నిరుపయోగంగా ఉన్న తాగునీటి బోరును అధికారులతో మాట్లాడి ఆ బోరును దగ్గరుండి మరి రిపేరు చేయించిన వ్యక్తి మస్తాన్‌ది అన్నారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న నేనున్నా అని ముందుకు వచ్చే గొంజి మస్తాన్‌కు ఆ దేవుడు ఎప్పుడు తోడుండాలని, ఆరోగ్యంతో, అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## బిజెవైఎం ఆధ్వర్యంలో హర్ గర్ తీరంగా ర్యాలీ




(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 13)
గిద్దలూరు పట్టణములో బి జె వై ఏం అధ్యక్షులు అలపాటి సాయి చరణ్ ఆధ్వర్యంలో సాహితీ జూనియర్ కాలేజ్ విద్యార్థులతో కలసి తీరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి భాదుల్ల, పట్టణ ఉపాధ్యక్షులు ఏం రమణ, నియోజక వర్గ ఎస్సీ మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్, జిల్లా నాయకులు మారుతి ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పురపు నాగేశ్వరరావు, బిజెవైఏం ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్, గిద్దలూరు రూరల్ మండలం అధ్యక్షులు కె.తిరుపాల్ రెడ్డి,జిల్లా ఓబిసి కార్య వర్గ సభ్యులు వీర చక్రం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ హర్ గర్ తీరంగా ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లో జాతీయ భావం పెంపొందించడం కోసం ప్రధాన మంత్రి పిలుపు ఇచ్చారు అని, అంతే గాక ప్రతి పౌరుడు స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వారి ఇంటి మీద జాతీయ పతాకం ఏర్పాటుకు చేయాలని కోరారు.

## బకింగ్ హామ్ కాలువ పునరుద్ధరణ పై పార్లమెంటులో మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)
రాష్ట్ర తూర్పు తీర ప్రాంతంలోని బకింగ్ హామ్ నౌకాయాన కాలువ పునరుద్ధరించి పూర్తి వినియోగంలోకి తెచ్చేందుకు సర్వేలు, కేటాయించిన నిధుల ఖర్చు, ఉన్న సదుపాయాల నవీకరణకు చేపట్టిన పనులు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి, సర్బానంద సోనోవాల్ సమాధానమిస్తూ పునరుద్ధరణలో భాగంగా బకింగ్ హామ్ నౌకాయాన కాలువను కాకినాడ నుంచి పుదుచ్చేరి వరకు పూర్తి వినియోగంలోకి తెచ్చుటకు ప్రస్తుతం సవివర ప్రాజెక్ట్ నివేదిక, శోలింగనల్లూరు నుండి తిరువన్ మియూర్ వరకు దక్షిణ బకింగ్ హామ్ కాలువ అభివృద్ధి ప్రాజెక్ట్ ప్రతిపాదనలు తయారీతోపాటు , తమిళనాడులో శోలింగనల్లూరు - కల్పక్కం మధ్య జలమార్గ అభివృద్ధికి ప్రాధమిక ఇంజనీరింగ్ పనులు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని తెలిపారు. కాలక్రమేణా తుఫానులు , వరదలు తాకిడితో కాలువకు సందులు - పగుళ్ళు ఏర్పడి పూడికతో నిండినదని, కట్టల మట్టంలో తేడాలు వచ్చాయని, లాకులన్నీ శిధిలమైనాయని, వంతెనలు శిధిలావస్థకు చేరాయని, వంతెనల ఎత్తు తక్కువని, ఆక్రమణలు కూడా జరిగాయని తెలిపారు. ఈ కాలువకు సమాంతరంగా సమీపంలో రైలు - రోడ్డు రవాణా సౌకర్యాలు బాగా పెరగడంతో దీని ప్రాముఖ్యత తగ్గి, సాంకేతికంగానూ, వాణిజ్యపరంగాను ఆచరణీయంగా లేదని తెలిపారు. ఈ కాలువ ఎక్కువ భాగాలు ఆక్రమణకు గురికావడంలో పనులు చేపట్టలేదని, పునరుద్ధరణకు ఇంకా నిధులు కేటాయించలేదని కేంద్ర మంత్రి తెలిపారు.

## ఆగస్టు 18 నుంచి 20వ తేదీ వరకు శ్రీగిరి పవిత్రోత్సవాలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)
ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠపాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవాలను ఆగస్టు 18వ తేదీ నుంచి 20వ తేదీ మంగళవారం వరకు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి..కార్య నిర్వహణ ధర్మ కర్త సీవీ రామకృష్ణారావు, ధర్మ కర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మి కుమారి వెల్లడించారు. పవిత్రోత్సవాలలో భాగంగా ఈ నెల 18వ తేదీ ఆదివారం ఉదయం శ్రీవారికి సహస్ర నామార్చన, పంచాంగ పఠనం, సాయంత్రం 6 గంటల నుంచి విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, మేదినీ పూజ, మృత్సంగ్రహణం, అంకురార్పణ, చతుర్వేద పారాయణ, పంచ గవ్యారాధన, ఆకల్మష హోమం, రక్షాబంధనం, పంచగవ్యాధివాసం, క్షీరాధివాసం, జలాధివాసం, శయనాధివాసం కార్యక్రమాలను నిర్వహిస్తారు. 19వ తేదీ సోమవారం ఉదయం 6 గంటలకు శ్రీవారికి సహస్ర నామార్చన, 8 గంటల నుంచి కుంభారాధన, నిత్య హోమం, 9 గంటలకు శ్రీవారికి విశేష స్నపన తిరుమంజనం, పవిత్రాల సమర్పణ, సాయంత్రం 6.30 లకు పంచసూక్త హోమం, పారమాత్మిక హోమం, అష్టాశీతి హోమం, రాత్రి 9 గంటలకు శ్రీవారి ఏకాంత సేవ కార్యక్రమాలు జరుగుతాయి. 20వ తేదీ మంగళవారం ఉదయం శ్రీవారికి సహస్ర నామార్చన, 8 గంటల నుండి విష్వక్సేన ఆరాధన, కుంభారాధన, సుదర్శనారాధన, సర్వ దైవత్య హోమం, సహస్రశీతి మంత్ర హోమంతోపాటు 10 గంటలకు శ్రీవారికి విశేష స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటల నుండి కుంభ నివేదనం, సర్వ దైవత్య హోమం, ప్రాయశ్చిత్త హోమం, ఉక్త హోమం , పూర్ణాహుతి , రక్షాబంధన విసర్జన ,ఆచార్య శేష వస్త్ర బహుమానం, బ్రహ్మ ఘోష, యజమాన ఆశీర్వచనం కార్యక్రమాలతో మూడు రోజుల పవిత్రోత్సవాలు ముగుస్తాయి. పవిత్రోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని, శ్రీవారి పవిత్రోత్సవాలలో పాల్గొనదలచిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

## ఆదోని వామ్ వారిచే అవయవ దాన అవగాహన సదస్సు






(షణ్ముఖ వెలుగు, ఆదోని, ఆగస్టు 13)
వరల్డ్ ఆర్గాన్ డొనేషన్ డే (ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా ఆదోని వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ (వామ్ ) వారి ఆధ్వర్యంలో "అవయవ దాన అవగాహన సదస్సు" స్థానిక పద్మావతి ఒకేషనల్ కాలేజ్ (పద్మావతి పారా మెడికల్ కాలేజ్) నందు ఘనంగా జరిగిందని వామ్ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా తెలిపారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ గోపీనాథ్ (చిన్నపిల్లల వైద్యనిపుణులు) ప్రసంగిస్తూ అవయవదానం యొక్క విశిష్టతను దాని నుండి ఎందరో మనుషుల ప్రాణాలు కాపాడి వారి జీవితాలకు పరమార్థం కల్పించి సమాజానికి ఎంతో సేవ చేసిన పుణ్యం కలుగుతుందన్నారు. అలాగే మరో ముఖ్య అతిథి డాక్టర్ కృష్ణమూర్తి (నేత్ర వైద్య నిపుణులు) మాట్లాడుతూ కంటి ఆవశ్యకత నుంచి వాటిని ఎలా దానం చేయాలి ఎప్పుడు చేయాలి ఎందుకు చేయాలి ఇలాంటి ఎన్నో విషయాల్ని కూలంకుశంగా, పార మెడికల్ విద్యార్థులకు వివరించారు. 150 ఒకేషనల్, పారామెడికల్ విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో వామ్ అధ్యక్ష, కార్యదర్శులు వంకదారు శ్రీనాథ్ గుప్తా, ఉపాధ్యక్షులు యాత గిరి వెంకటేశ్వర్లు, కార్యదర్శి డైమండ్ రఘు, సభ్యులు ప్రతాప్, ఈరన్న శెట్టి, దేవరశెట్టి ప్రసాద్‌రావు, వామ్ మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతా శ్రీ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామసభల ఏర్పాటు ప్రత్యేక అధికారి ఉదయ భాస్కర్



(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, ఆగస్టు 13)
మండలంలో ఆగస్టు నెల 16వ తేదీ నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు రెవెన్యూ గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ప్రత్యేక అధికారి ఏ.ఉదయ భాస్కర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన మద్రిపూడి వెలుగు కార్యాలయంలో జరిగిన మండల స్థాయి అధికారుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉదయభాస్కర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సమస్యల పరిష్కారం కోసం గ్రామసభలను ఏర్పాటు చేశారన్నారు. సచివాలయం అధికారులు గ్రామ సభల సమయంలో సమగ్రమైన రికార్డులతో గ్రామ సభకు హాజరుకావాలని తెలిపారు, భూ సమస్యలపై ప్రధానంగా గ్రామసభలు నిర్వహించటం జరుగుతుందన్నారు. 22 (ఏ) యాక్ట్ ప్రకారం నిషేధిత భూములను గుర్తించడం జరిగిందని వాటి వివరాలను గ్రామసభల్లో ప్రజలకు తెలియపరచాలని కోరారు. ప్రజా సమస్యలను పరిష్కారంచే దిశగా అధికారులు సహకరించాలన్నారు. ఈ గ్రామ సభలకు జిల్లా కలెక్టర్ ఏదో ఒక రోజు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి గ్రామ సభకు ఉన్నత స్థాయి అధికారులు ఒకరు హాజరవుతారని గ్రామ స్థాయి అధికారులు ఏ ఒక్కరు కూడా గ్రామ సభకు గైర్హాజరు కాకూడదని తెలిపారు. వివాదాస్పద భూములను గుర్తించి సత్వరమే పరిష్కార మార్గం చూపాలన్నారు. ప్రజలు సమస్యలపై ఇచ్చే అర్జీలకు ప్రతి ఒక్కరికి ఎండార్స్మెంట్ ఇవ్వాల్సిన బాధ్యత గ్రామస్థాయి అధికారులదే అన్నారు. ఈ గ్రామ సభలకు అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ జ్వాలా నరసింహారావు మాట్లాడుతూ ప్రధానంగా భూ సమస్యలపై గ్రామసభలు జరుగుతున్నాయన్నారు. ప్రతి గ్రామంలో దేవాలయాలపై మైకులు ద్వారా లేక దండూర ద్వారా గ్రామసభ ను నిర్వహిస్తున్నట్లు ముందుగానే గ్రామస్తులకు తెలపాలని సచివాలయ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ భూపతి, అన్ని గ్రామాల వీఆర్వోలు, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన టిడిపి నాయకులు



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, ఆగస్టు 13)
మండల తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జ్వాల నరసింహారావును టిడిపి నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జ్వాలను శాలువా బొకేతో సన్మానించారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో మద్రిపూడి మండలం మాజీ మండల పరిషత్ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు దాసరి వెంకటేశ్వర్లు, టిడిపి సీనియర్ నాయకులు మంగమూరి నాగేశ్వరరావు, అంకెపల్లి రమణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## ద్విచక్ర వాహనాల రాకపోకలపై ఆంక్షలు

(షణ్ముఖ వెలుగు, తిరుమల, ఆగస్టు 13)
2024 సెప్టెంబర్ వరకు ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు మాత్రమే రెండు ఘాట్ రోడ్‌లలో ద్విచక్ర వాహనాల రాకపోకలను అనుమతించాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. ఈ పరిమితి సోమవారం, ఆగస్టు 12 సోమవారం నుండి అమలులోకి వస్తుంది. భక్తుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. టీటీడీ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ప్రకారం, ఆగస్టు, సెప్టెంబర్ నెలలు వన్యప్రాణుల సంతానోత్పత్తి కాలం ఎక్కువగా ఉంటుంది. దీంతో క్రూర మృగాలు మొదటి ఘాట్ రోడ్డులో తరచూ రోడ్లు దాటుతూనే ఉన్నాయి. భక్తులతో పాటు వన్యప్రాణుల ప్రయోజనాల దృష్ట్యా మానవ-జంతు సంఘర్షణను నివారించడానికి, వచ్చే నెల 30వ తేదీ వరకు ఉదయం 6 నుండి రాత్రి 9 గంటల వరకు మాత్రమే ద్విచక్రవాహనాలను మొదటి ,రెండో ఘాట్ రోడ్‌లలో తిప్పడానికి టిటిడి నిర్ణయించింది. భక్తులు ఈ మార్పును గమనించి టీటీడీకి సహకరించాలని కోరారు.

# కాణిపాకం ఈవో వెంకటేష్ బదిలీ

(షణ్ముఖవెలుగు, తిరుపతి, ఆగస్టు 13)

కాణిపాకం ఈవో వెంకటేష్ బదిలీ అయ్యారు. రెవెన్యూ పరిపాలన విభాగంలో రిపోర్టు చేసుకోవాల్సిందిగా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. కాణిపాకం ఈవోగా స్థానికంగా ఉండే అధికారులకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది.

# బీఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో ముంగుమూరు ఆదరణ కేంద్రంలో భోజనాలు, పండ్లు, స్వీట్స్ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, తిరుపుతి, ఆగస్టు 13)

విశ్వనాథరావు పంచాయితీకి చెందిన సురేష్ తల్లి 6వ వర్ధంతి సందర్భంగా భోజనాలు, పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎంఆర్ యువసేన అధ్యక్షుడు సమీవుల్లా మాట్లాడుతూ సురేష్‌కు, వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. వారి కుటుంబ సభ్యులైన జోష గత 20 సంవత్సరాల నుంచి కుష్టు రోగులకు చాలా సహాయ, సహకారాలు అందించారు అలాగే సురేష్ కళ్యాణి దంపతులకు జోషి కుటుంబ సభ్యులకు దేవుడు చల్లగా చూడాలని కోరుకుటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదరణ కేంద్ర డైరెక్టర్ సింహాద్రి, డబ్బేరు శ్రీధర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి మంత్రి సారథికి వినతి



(షణ్ముఖ వెలుగు, ఇబ్రహీంపట్నం, ఆగస్టు 13)

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి ఇబ్రహీంపట్నం పాత్రికేయులు వినతిపత్రం సమర్పించారు. పవిత్ర సంగమం పరిశీలించేందుకు మంగళవారం ఇక్కడికి విచ్చేసిన మంత్రులు పార్థసారథి, ఆనం రామనారాయణరెడ్డిని పాత్రికేయులు కలిశారు. జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని, అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసి గృహాలు నిర్మించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సారథి ఇప్పటికే జర్నలిస్టులకు గృహాలు నిర్మించే అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. సీఎం జర్నలిస్టులకు గృహాలు నిర్మించేందుకు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, ఏపీ ఎంపీఏ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు హాఫీజ్ ఖాద్రీ, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# హెచ్ఐవీ వ్యాధి గురించి అవగాహన



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 13)

చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో మంగళవారం కంభాలపాడు విలేజ్‌లోని గ్రామ సచివాలయంలో ఇన్‌టెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్- 2024 క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ క్యాంప్‌లో ప్రకాశం జిల్లా జోనల్ సూపర్వైజర్ కె.భాస్కర్ పాల్గొని హెచ్ఐవీ వ్యాధి గురించి ఏ విధంగా వస్తుంది. ఏ విధంగా రాదు. హెచ్ఐవీ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి పాంప్లెట్స్ అందజేసి చెప్పారు. హెచ్ఐవీ, టీబీ టెస్టులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేస్తారని, ఈ వ్యాధికి గురైన వారికి అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు ఉచితంగా ఇస్తూ వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని జోన్ సూపర్వైజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగ రాజుకుమారి, ఏఎన్ఎం, ఆశా వర్కర్స్, గ్రామ సచివాలయ సిబ్బంది, సీఎల్‌డబ్ల్యూ గాంధీ పాల్గొన్నారు.

# ఎస్సీలకున్న ఉమ్మడి రిజర్వేషన్లని కాపాడుకుందాం

## రాజ్యాంగాన్ని రక్షించుకుందాం



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఆగస్టు 13)

మాల మహానాడు అద్దంకి నియోజకవర్గం కమిటీ అత్యవసర సమావేశం మంగళవారం స్థానిక అద్దంకిలోని అంబేద్కర్ భవనంలో జరిగింది. ఈ సమావేశానికి మాల మహానాడు అధ్యక్షుడు అంకం కిరణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన దళిత ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు మాట్లాడుతూ ఇటీవల సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన తీర్పును రద్దు చేయాలని, పునర్ పరిశీలించాలని రాజ్యాంగాన్ని కాపాడాలని కోరారు. ఈ విషయంలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఎలాంటి శాస్త్రీయత లేని మనువాదుల తీర్పును ఇవ్వటం మనందరికీ తెలిసిన విషయమే. అయితే భారతదేశంలో దాదాపు 3600 పైచిలుకు కులాలు ఉంటే ఒక్క మాల మాదిగ విషయంలో మాత్రమే రిజర్వేషన్ వర్గీకరణ ఎందుకు చేస్తున్నారు దేశంలో దళిత బహుజనలు అధికారములో రాకుండా ఉండటం కోసమే ఈ వర్గీకరణను తెరమీదకు తెచ్చారన్నారు ఎస్సీల్లో క్రిమిలేయరు తీసుకొస్తామని చెబుతున్నారు దళితులు పుట్టుకతోనే రిజర్వేషన్ హక్కుని పొందుతారని, దీన్ని ఎవరు తీసివేయలేరన్నారు ఈ మనువాదుల అశాస్త్రీయ తీర్పును సమీక్షించి భవిష్యత్తు కార్య చరణ ప్రణాళికను రూపొందించేందుకు ప్రతి జిల్లా మండలం గ్రామాలలో సభలు సమావేశాల ఏర్పాటు చేస్తున్న క్రమంలో అద్దంకి రావడం జరిగింది. రేపు విజయవాడలో జరగబోయే ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ వ్యతిరేక సమావేశానికి దళిత సంఘాలు మాల మహానాడు విద్యార్థి సంఘాలు మహిళలు మేధావులు అంబేద్కర్ వాదులు పాల్గొనాలని కోరారు ఈ సమావేశంలో నాగేశ్వరరావు, శ్రీ కృష్ణ రాజశేఖర్, వెంకటేశ్వర్లు , సుబ్బారావు, రవి, శ్రీనివాసరావు, పూర్ణ కోటేశ్వరరావు, భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవపై హత్యాయత్నం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 13)

కనిగిరి మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న చెన్నకేశవుల పై మంగళవారం వీధి వ్యాపారి హత్యాయత్నం చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే కనిగిరి మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న చెన్నకేశవులపై మంగళవారం కనిగిరి పట్టణంలోని చెప్పులు బజార్ నందు ఓ వీధి వ్యాపారి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. కనిగిరి పట్టణంలో కొన్ని రోజుల క్రితం రోడ్ల విస్తరణకు మున్సిపాలిటీ పరిధిలో రోడ్డుపై ఉన్న బంకులను తొలగించారు. బంకులు తొలగింపు సమయంలో శానిటరీ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న చెన్నకేశవులు దగ్గర ఉండి వాటిని పర్యవేక్షించాడు. దీంతో పగ పెంచుకున్న వ్యాపారి అతను చూసి దాడికి దిగటం జరిగింది. దాడిలో గాయపడ్డ శానిటరీ ఇన్స్పెక్టర్ కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో చేరి చికిత్స పొందుతున్నారు. పోలీసులు ఆసుపత్రికి చేరుకొని దాడి ఘటనపై విచారించి కేసు నమోదు చేస్తామని తెలిపారు. కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవలను కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్‌ను పరామర్శించారు.



# కుల, మత ఆర్థిక అసమానతలు రూపుమాపగల శక్తి విద్యకు ఉంది

## విజేతలకు ప్రోత్సాహక ప్రతిభా పురస్కారాలు అందజేస్తాం జనసేన నాయకులు గునుకుల కిషోర్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 13)

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జనసేన పార్టీ తరపున నెల్లూరు సిటీ ప్రభుత్వ మోడల్ హై స్కూల్, కాలేజీ నందు సీనియర్, జూనియర్, సబ్ జూనియర్స్ విభాగాలకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను అభ్యసించి పిల్లలు ఉన్నత స్థాయిలకు వెళ్లాలన్నారు. ఉచితంగా విద్యను అందిస్తున్న మోడల్ హై స్కూల్ నెల్లూరు కే తలమానికం. ఇక్కడ చదివిన విద్యార్థులు ఎందరో ఉన్నత స్థాయిలలో తమ ప్రతిభ చాటారన్నారు. నేను కూడా ఇక్కడే చదువుకున్నానన్నారు. ఉచిత విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు ప్రోత్సహిస్తున్న నాయకులందరికీ పేరుపేరునా అభినందనలు తెలిపారు. ఎందరో మహనీయులత్యాగ ఫలం మన స్వాతంత్రం. స్వాతంత్ర దినోత్సవంను ఒక వేడుకలా నిర్వహించాలని మా అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనల తో వ్యాసరచన పోటీలు వంటివి నిర్వహించి, విజేతలకు ఆగస్టు 15 బహుమతులు అందజేస్తామని తెలిపారు. పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం ఎంతో అవసరమన్నారు. స్కూలు గ్రౌండ్ విషయంలో చొరవ చూపినందుకు అభినందనలు తెలిపారు. కానీ పిల్లల్ని తమ సొంత పిల్లల వలే బాధ్యత తీసుకొని,ఈ రోజున మీరే చదివే చదువుతో రేపటి సమాజాన్ని మార్చగలం. మీరందరూ బాగా చదువుకొని మంచి ఉద్యోగాలతో ఉన్నత స్థాయిలతో తిరిగి పాఠశాలకు రావాలని నిరంతరం పిల్లకు గుర్తు చేస్తూ చదివిస్తున్నందుకు ఉపాధ్యాయులకే అభినందనలు తెలపాలన్నారు. ఇక్కడ చదువుకొని ఉన్నత మార్కులు సంపాధించిన విద్యార్థులు మరెక్కడో ప్రతిభా పురస్కారాలు సంతోషంగా ఉన్నప్పటికీ... స్కూల్లో పురస్కారాలను అందజేయడం సంతోషమని భావిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు అభీష్టాన్ని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి, జాతీయ మీడియా ప్రతినిధి కాంక్రీట్ మేనేజ్మెంట్ హెడ్ జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ దృష్టికి తీసుకువెళ్లి వాటి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.


# డాక్టర్‌ను హత్య చేసిన నిందితులను శిక్షించాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)

జిజిహెచ్‌లో వైద్య విద్యార్థుల కొవ్వొత్తుల ర్యాలీ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వైద్యురాలి పై అత్యాచారం చేసి దారుణంగా హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలని పలువురు జూనియర్ డాక్టర్లు డిమాండ్ చేశారు. వైద్యురాలి హత్యను ఖండిస్తూ ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి వైద్య విద్యార్థులు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఫోరెన్సిక్ పీజీ వైద్యులు డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మహిళా వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేయటం దారుణమన్నారు. విధులు నిర్వహిస్తున్న మహిళా వైద్యులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. వైద్యులపై దాడులు జరగకుండా చూడటం, కఠిన చట్టాలు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. పశ్చిమ బెంగాల్ లో మహిళా వైద్యురాలిని చంపిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వైద్యులు, వైద్య విద్యార్థులపై దాడులను అరికట్టేందుకు కేంద్రం ప్రభుత్వం కఠిన చర్యలు చేసి వాటిని సమగ్రంగా అమలు చేయాలని కోరారు. ఇటు వంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జూనియర్ డాక్టర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు డాక్టర్ కె. అజయ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు డాక్టర్ బి.శృతి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఓ చైతన్య సాయి, డాక్టర్ విష్ణుప్రియ, సంయుక్త కార్యదర్శులు డాక్టర్ వి.అవినాష్ కుమార్, డాక్టర్ ఎం.సాయి పవిత్ర, కోశాధికారులు డాక్టర్ రాము బి. డాక్టర్ హర్షిత, కార్యవర్గ సభ్యులు డాక్టర్ శివరామకృష్ణ డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ సత్యసాయి, డాక్టర్ చరణ్, డాక్టర్ మాధవీ, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.





# పొదిలికి మహర్దశ అభివృద్ధి బాటలో పట్నం

### అటు అధికారులు, ఇటు నాయకులు సంయుక్తంగా అభివృద్ధికి ప్రణాళికలు

### ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాలతో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

### సంవత్సరాల తరబడి చెత్తతొ పేరుకుపోయిన ప్రధాన డ్రైనేజిలకు మోక్షం

### నిర్విరామంగా నగర కమిషనర్ కాలువల పుడికతీత పై స్వీయ పరిశీలన











(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 13)

పొదిలి నగర పంచాయతీ పరిధిలో మార్కాపురం ఎమ్మెల్యే ఆదేశాలతో కొన్ని సంవత్సరాలుగా ప్రధాన కాలువలలో పేరుకుపోయిన చెత్త పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. పారిశుద్ధ్య పనులకు ప్రత్యేకంగా జెసిబిల సహాయంతో ప్రధాన కాలువలను యుద్ధప్రాతిపదికన శుభ్రం చేస్తున్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సీజనల్ వ్యాధుల పై అప్రమత్తంగా ఉంటూ పారిశుధ్య పనులు చేపడుతున్నారు. నగర కమీషనర్ ఎల్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శానిటరి ఇన్స్‌పెక్టర్ మారుతీరావు, మున్సిపల్ సిబ్బంది నిర్విరామంగా పనులు చేపడుతున్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తు అధికారులకు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, పట్టణ ముస్లిం నాయకుడు మౌలాలి, పంచాయతీ సిబ్బంది, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# మార్కాపురం తహసీల్దార్‌ను కలిసిన సిబ్బంది




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, ఆగస్టు 13)
నూతనంగా బదిలీపై పదవీ బాధ్యతలు తీసుకున్న మార్కాపురం మండల తహసీల్దార్ చిరంజీవిని మంగళవారం మర్యాదపూర్వకంగా మండల పరిషత్ సిబ్బంది కలిశారు. ఇందులో భాగంగా మార్కాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం పరిపాలనాధికారి దూదేకుల ఖాదర్, తహసీల్దార్‌ని శాలువాతో సన్మానించి పూలబొకే అందజేశారు. వారితో పాటుగా ఎయిర్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్ మండల పరిషత్ సిబ్బంది శ్రీనివాస్, టైపిస్టు రమణారెడ్డి, తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంటి సామగ్రి దగ్ధం



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, ఆగస్టు 13)
వరదయ్యపాలెం మండలంలోని ట్రంక్ రోడ్డులో సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఎదురుగా ఖలీల్ కు చెందిన అద్దెఇంటిలో మోపురు పల్లికి చెందిన శాంతి అనే మహిళ భర్త చనిపోవడంతో తన వృద్ధ తల్లితోపాటు ఒంటరిగా ఉంటూ.. సంగటి అమ్ముకుంటూ జీవనం సాగిస్తోంది. మధ్యాహ్నం ఇంటిలో ఎవరూ లేని సమయంలో టీవీ నుంచి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు వ్యాపించి, ఇంటి నుంచి పొగలు రావడంతో ఇరుగుపొరుగు వారు గుర్తించి శాంతికి సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న శాంతి స్థానికుల సాయంతో మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో టీవీ కొన్ని వస్తువులతో పాటు గోడలు కాలిపోయాయి. సంగటి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న శాంతికి ప్రమాదంలో ఇంటి సామగ్రి కాలిపోయి ఆర్థికంగా నష్టపోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మండల రెవెన్యూ కార్యాలయంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 13)
మండల కేంద్రమైన ఉలవపాడు తహసీల్దార్ కార్యాలయంలో ఆగస్టు15న 78వ స్వతంత్ర దినోత్సవంలో భాగంగా ఉదయం ఎనిమిది గంటలకు జాతీయ జెండా వందన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొనవలసిందిగా మండల తహసీల్దార్ వి.లావణ్య, డిప్యూటీ తహసీల్దార్ వి.వీరయ్య సాధార పూర్వకంగా ఆహ్వానించారు.

# గుండ్ల సముద్రంలో ఎస్సీ రైతులకు ఉచితంగా ఎస్సీ కార్పొరేషన్‌తో నవధాన్యాల కిట్స్ పంపిణీ




(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 13)
మండలంలోని గుండ్లసముద్రంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్సీ రైతులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నవధాన్యాల కిట్స్,ఎస్ 2 ఎస్ కిట్స్, 200 లీటర్ల డ్రమ్ము ఒక్కటి 100 లీటర్లు డ్రమ్ము ఒకటి మొత్తం రెండు డ్రమ్ములు,రెండు తార్పాలీన్స్ పట్టలు ఉచితంగా పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయ శాఖ ద్వారా ఈ కిట్స్ ఇవ్వడం జరిగిందని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ వై.మేరీ తెలిపారు. గ్రామంలోని ఎస్సీ ఫార్మర్స్ అందరూ కూడా వారి భూముల్లో, అసైన్డ్ భూములలో ప్రకృతి వ్యవసాయం చేయాలని ప్రకృతి వ్యవసాయం వల్ల మంచి ఉపయోగాల ఉన్నాయన్నారు. గ్రామంలోని రైతులందరికీ ప్రకృతి వ్యవసాయంపై సూచనలు, సలహాలు ఇచ్చారు.గుండ్ల సముద్రం గ్రామ సర్పంచ్ గురిజాల మరియబాబు ఆధ్వర్యంలో డ్రమ్ములు పట్టలు డిస్ట్రిబ్యూషన్ చేసినట్లు ట్రైనర్ మేరీ తెలిపారు.

# ప్రభుత్వ వైద్య విద్యా కళాశాలలో ప్రైవేటు భాగస్వామ్యం విధానం సరి కాదు

ప్రభుత్వం పిపిపిసీ ధనం పై పున:సమీక్షించాలి
పేద మధ్య తరగతి ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలి
వైసీపీ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 13)
రాష్ట్రం లో ప్రభుత్వం పేద,మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వ వైద్య ఆరోగ్య సేవలు అందుబాటులోకి లేకుండా చేయడంలో భాగంగానే వైద్య కళాశాలల నిర్వహణలో పి పి విధానం అమలుకు సిద్ధం కావడం సరి కాదని, దాన్ని పున: పరిశీలించాలని వైసీపీ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళ వారం సింగరాయకొండలోని తన వైద్యశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి చేర్పులు, మార్పులు ఉంటే సరి చేసి కొనసాగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం భేషజాలకు పోకుండా ప్రభుత్వం అమలు చేసే పథకాలు ప్రగతి శీల ఆలోచన లతో వైద్య విద్య ఆరోగ్య అభివృద్ధి కి చర్యలు తీసుకోవాలని, కేవలం రాజకీయాల కోసం ఆలోచన చేయడం అభివృద్ధికి గొడ్డలి పెట్టు అన్నారు. ప్రభుత్వం చేస్తున్న పి పి పి విధాన ఆలోచనను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విద్య ,వైద్య రంగాలు ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని, వీటిని ప్రయివేటు భాగస్వామ్యంలోకి తీసుకు పోతే పేద వర్గాలకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# రాష్ట్ర భవిష్యత్తును దిశా నిర్దేశం చేసేది యువతే..

మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేసిన నేపథ్యంలో ఉపాధ్యాయుల కొరత ఉండదు
విలువలతో కూడిన విద్యాబోధన చేయండి
ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 13)
రాష్ట్ర భవిష్యత్తును దిశా నిర్దేశం చేసే శక్తి యువతకు ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. విడవలూరు మండల కేంద్రంలోని పీఆర్ఆర్, వీఎస్ కళాశాలలో ఇంటర్మీడియేట్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందచేసే కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ముందుగా కళాశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి విద్యార్థులు, అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కళాశాల వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి, వెంకటసుబ్బమ్మ విగ్రహాలను పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులకు విద్యా కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెగా డిఎస్సిపై తొలి సంతకం చేసిన నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండదన్నారు. విద్యార్థులకు క్రమ శిక్షణ చాలా అవసరమని, నైతిక విలువలతో కూడిన విద్యాబోధన చేయాలని అధ్యాపకులకు సూచిం చారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని మీరంతా కృషి, పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిం చారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో విద్యా రంగానికి పూర్వ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాలకు సంబంధించి ఏ అవసర మొచ్చినా తనను సంప్రదిం చాలని కోరారు. కష్టపడి చదివి మీ గురువులకు, కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి మధుబాబు, ఎంఈఓ నాగాపద్మ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సుజాత, డాక్టర్ ఈశ్వర్, టిడిపి ముఖ్య నాయకులు చెముకుల కృష్ణ చైతన్య, మండలాధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, చలంచర్ల కామేశ్వరమ్మ, అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీ రెడ్డి, ఆవుల వాసు, జనసేన నాయకులు గుడి హరికుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**విడవలూరు జడ్పీ హైస్కూల్‌లో...** విడవలూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన విద్యా కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులతో ఉన్న బ్యాగులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పిల్లల చదవుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో ఏ అవసరం వచ్చినా ఎమ్మెల్యేగా తాను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అందుబాటులో ఉంటామన్నారు. ఈ సందర్భంగా విడవలూరు హైస్కూల్లో క్రీడా ప్రాంగణం అభివృద్ధి చేయాలని విద్యార్థులు ఎమ్మెల్యేను కోరగా విద్యార్థుల విన్నపం పై ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సానుకూలంగా స్పందించారు. వీలైనంత త్వరగా హైస్కూల్లో క్రీడా ప్రాంగణం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో హైస్కూల్ హెడ్ మాస్టర్ ఎం రమేష్, అధ్యాపకులు శ్రీనివాస రావు, ఇతర ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిలో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 13)
ఆజాదీకా అమృత మహోత్సవంలో భాగంగా పొదిలి పట్టణంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని శ్రీ వీరిశెట్టి జూనియర్ కాలేజీ ( బెల్లంకొండ విద్యాసంస్థలు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పొదిలి మండల తహసీల్దార్ కృష్ణారెడ్డి, పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.మల్లికార్జునరావు, పొదిలి మండల అభివృద్ధి అధికారి శ్రీకృష్ణుడు, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, బెల్లంకొండ విజయలక్ష్మి, వీరిశెట్టి జూనియర్ కాలేజీ కరెస్పాండెంట్ మద్దుల శ్రీనివాసరావు, ఉడుముల హాస్పిటల్ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇల్లూరి జీవన్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగిస్తూ... భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రతి పౌరుడు ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించాలని పిలుపునిచ్చారని... అందులో భాగంగా భారతదేశంలో పుట్టిన ప్రతి పౌరుడు త్రివర్ణ పతాకాన్ని ప్రతి ఇంటికి తీసుకొని రావడానికి, ప్రజల్లో దేశ సమైక్యత, జాతి సమగ్రత, దేశభక్తిని పెంపొందించడంతోపాటు... జాతి ఐక్యతను బలోపేతం చేసే లక్ష్యంతో... దేశవ్యాప్తంగా తమ ఇళ్లపై జాతీయ మువ్వన్నెల జెండాను సగర్వంగా ఎగురవేయాలని కోరారు. తదనంతరం పొదిలి మార్కాపురం టి.జంక్షన్ నుంచి శ్రీ వీరిశెట్టి జూనియర్ కాలేజీ విద్యార్థులు,విద్యావేత్తలు, మేధావులు త్రివర్ణ పతాకాలు చేతపట్టుకుని, దేశభక్తి పూరిత నినాదాలతో... పొదిలి మండల పరిషత్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ విద్యార్థులు అందరూ మానవహారంగా నిలబడి జాతీయ గీతాలు ఆలపించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన అధికారులు జాతీయ నాయకుల విగ్రహాలకు తహసీల్దార్,పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎండీవో, డాక్టర్ , విద్యాసంస్థలు అధినేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, స్థానిక బిజెపి నాయకులు చిట్టిశెట్టి శ్రీనివాసులు, మునగాల కిరణ్ కుమార్, తానికొండ నాగేశ్వరరావు , వీరిశెట్టి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ వి. కృష్ణంరాజు, ఎస్ నరసింహారావు, జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వీరిశెట్టి జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు, హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు, మీడియా ప్రతినిధులకు, మేధావులు, విద్యావేత్తలకు, స్థానిక రాజకీయ నాయకులకు, ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# జిల్లాలో రవాణ నిబంధనలు పాటించని విద్యాసంస్థల బస్సులపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)
ప్రకాశం జిల్లాలో వివిధ విద్యాసంస్థలకు సంబంధించిన కొన్ని బడి బస్సులు రవాణా నిబంధనలను పాటించకుండా ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. నిబంధనలు పాటించని కారణంగా గతంలో ప్రమాదాలు జరిగిన ఘటనలు ఉన్నాయి. ఈ సమస్యపై దృష్టి సారించి తగుచర్యలు తీసుకోవాలని కోరారు. బస్సులో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కిస్తున్నారన్నారు. అనుభవం, అనుమతి, లైసెన్స్ లేనివారు బస్సులను నడుపుతున్నారన్నారు. బస్సులో హెల్పర్స్ ఉండటం లేదన్నారు. బస్సులు ఫిట్నెస్ కలిగి ఉండటం లేదు, చెక్ చేయాలన్నారు. క్రమం తప్పకుండా బస్సులను తనిఖీ చేయాలని కోరారు.

# షార్ శ్రీహరికోట కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్






(షణ్ముఖ వెలుగు, తిరుపతి, ఆగస్టు 13)
తిరుపతి జిల్లా షార్ శ్రీహరికోట కార్యక్రమంలో నేషనల్ స్పేస్ డే 2024 సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం 5.20 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని పవన్ కళ్యాణ్ తిరుగు పయనమయ్యారు. ఉప ముఖ్యమంత్రి వెంట తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఆర్డీఓ రవి శంకర్‌రెడ్డి, ఎస్‌డిసి, అదనపు ఎస్పీ కుల శేఖర్, రేణిగుంట డిఎస్పీ వెంకటాద్రి, ఎస్బి డిఎస్పీ గిరిధర్, తదితరులు సాదర వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

# మహిళల సమస్యలు చెప్పుకునేందుకు షీబాక్సు ఏర్పాటు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)
ఏపీ జేఏసీ అమరావతి ప్రకాశం ఉమెన్ వింగ్ తరఫున ఒక అర్జీని కలెక్టర్‌కు అందించారు. ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే స్త్రీలకు ఎదురవుతున్న సమస్యల విషయమై చెప్పుకోలేని విధంగా ఉన్న స్త్రీలు అర్జీ రూపంలో షీ బాక్స్ నందు వేయుటకు గాను కలెక్టర్ కార్యాలయంలో షీ బాక్స్ ఏర్పాటు చేయు నిమిత్తం పర్మిషన్ కోరారు. జిల్లా కలెక్టర్ మా యొక్క వినతిని సాదరంగా సమ్మతించియున్నారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఏపీజేఏసీ అమరావతి మహిళా సంఘం చైర్ పర్సన్ ఎన్. జయ లక్ష్మి , సెక్రటరీ సిహెచ్ శ్రీదేవి , కార్య వర్గ సభ్యులు, కలెక్టర్ వారి కార్యాలయం అధ్యక్షుడు ఊతకోలు శ్రీను పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# పేదలకు కడుపునిండా నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం




**ఐదు రూపాయిలకే టిఫిన్, లంచ్, డిన్నర్**
**అన్న క్యాంటీన్ల హామీని ఆచరణలో పెడుతున్న ప్రభుత్వం**
**15న గుడివాడలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అన్న క్యాంటీన్‌లు ప్రారంభం**
**క్యాంటీన్‌లకు ఆహారం సరఫరా చేసే భారీ కిచెన్‌ను పరిశీలించిన మంత్రి నారాయణ**

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఆగస్టు 13)

అధికారంలోకి వస్తే అన్న క్యాంటీన్ లను తిరిగి ప్రారంభిస్తాం...ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేత హెూదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ...వంద రోజుల్లో అన్న క్యాంటీన్ లు ప్రారంభించాలని మొదట్లో టార్గెట్...కానీ అనుకున్న దానికంటే ముందుగానే కేవలం రెండు నెలల్లోనే క్యాంటీన్ ల ప్రారంభం...పేదవాడి కోసం మేమున్నామంటూ కూటమి సర్కార్ మరోసారి నిరూపించుకుంటుంది...ఆగస్ట్ 15 స్వాతంత్ర దినోత్సవం నాడు అన్న క్యాంటీన్ ల పునః ప్రారంభానికి ప్రభుత్వం సిద్ధమయింది...పేదలకు ఐదు రూపాయిలకే కడుపునిండా అన్నం పెట్టాలనే ఎంతో ఉన్నతమైన లక్ష్యంతో ప్రస్తుత ముఖ్యమంత్రి,నాటి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు అన్న క్యాంటీన్ లను ప్రారంభించారు.2018,2019 ఎన్నికల ముందు వరకూ నాలుగు కోట్ల 60 లక్షల మందికి ఆహారం సరఫరా చేసారు..ఉదయం బ్రేక్ ఫాస్ట్,మధ్యాహ్నం భోజనం,సాయంత్రం భోజనం ఏదైనా గానీ కేవలం ఐదు రూపాయిలు మాత్రమే లబ్దిదారుల నుంచి వసూలు చేసి మిగిలిన భారమంతా ప్రభుత్వమే భరించింది...కానీ 2019 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం...ఆగస్ట్ ఒకటో తేదీ 2019 నుంచి అన్న క్యాంటీన్లను రద్దు చేసి పేదల పొట్ట కొట్టింది...ప్రభుత్వం నిర్మించిన క్యాంటీన్ల భవనాలను కూడా ఇతర అవసరాలకు ఉపయోగించుకుంది....దీంతో గత ఐదేళ్లలో పేదలు నానా ఇబ్బందులు పడిన పరిస్థితి ఉంది...ఈ పరిస్థితి నుంచి పేదలకు ఉపశమనం కలిగించేలా తామున్నామంటూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటుందన్నారు.

**ఆగస్ట్ 15న 100 అన్న క్యాంటీన్లు ప్రారంభం**

ఈనెల 15 నుంచి ప్రారంభమవుతున్న అన్న క్యాంటీన్లు,ఆహార సరఫరా వంటి అంశాలపై పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఎప్పటికప్పుడూ పర్యవేస్తూ వచ్చారు...తనకు వందరోజుల్లో క్యాంటీన్లు ప్రారంభించాలని సీఎం చంద్రబాబు సూచించినప్పటికీ దానికంటే ముందుగానే వేగంగా కార్యరూపం దాల్చేలా కీలకపాత్ర పోషించారు..అన్న క్యాంటీన్లకు ఆహారం సరఫరా టెండర్లను హరేకృష్ణ మూవ్ మెంట్ సంస్థ దక్కించుకుంది...ఈ సంస్థ ఇప్పటికే అక్షయపాత్ర పేరుతో బడిపిల్లలకు మధ్యాహ్న భోజనం సరఫరా చేస్తుంది.. ఈ సంస్థకు చెందిన భారీ కిచెన్ ను మంత్రి నారాయణ సందర్శించారు..మంగళగిరి లోని తెనాలి రోడ్డులో ఉన్న హరేకృష్ణ మూవ్ మెంట్ కు చెందిన భారీ కిచెన్ ను పరిశీలించారు...ఒకేసారి వేలాది మందికి అతి తక్కువ సమయంలో ఆహారం వండి సరఫరా చేసేలా కిచెన్ లో ఏర్పాట్లున్నాయి...ఎంతో పరిశుభ్రమైన వాతావరణంలో అన్నం వండే విధానాన్ని,కూరగాయలు తరిగే విధానం,కూరలు వండే విధానం,ప్యాకింగ్ ఎలా చేస్తారనే అంశాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు..అన్నం వడుకుతున్న భారీ పాత్రలో అన్నాన్ని కలియబెట్టారు మంత్రి...కూరగాయలు కట్ చేసే యంత్రంలో టమోటాలు వేసి ఎలా పనిచేస్తుందనేది తెలుసుకున్నారు. ఆ తర్వాత మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు. గత టీడీపీ ప్రభుత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అన్న క్యాంటీన్ల ద్వారా

**నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం**

సరఫరా చేసాం, ఎన్నికల ముందు వరకూ 4 కోట్ల 60 లక్షల మందికి భోజనాలు పెట్టాం, కానీ దురదృష్టవశాత్తూ గత ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసివేసిందన్నారు మంత్రి నారాయణ, క్యాంటీన్ల భవనాలను సైతం స్టోర్ లుగాను, సచివాలయాలుగాను మార్చివేసింది..అధికారంలోకి వస్తే అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు...ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజు చంద్రబాబు చేసిన ఐదు సంతకాల్లో అన్న క్యాంటీన్ల ప్రారంభం కూడా ఒకటి...ఈ సంతకం ఆచరణ దిశగా ముందుకెళ్తున్నాం..వందరోజుల్లో క్యాంటీన్లు ప్రారంభించాలని సీఎం చెప్పిన విధంగా గతంలో ఉన్న విధంగానే ఏర్పాట్లు చేసి ప్రారంభోత్సవాలు చేస్తున్నామన్నారు మంత్రి, ఆగస్ట్ 15న కృష్ణా జిల్లా గుడివాడలో మధ్యాహ్నం లంచ్ సమయంలో ఈ క్యాంటీన్లను సీఎం



ప్రారంభిస్తారన్నారు...ఆ మరుసటి రోజు మిగిలిన 99 క్యాంటీన్లను స్థానిక మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు ప్రారంభిస్తారని అన్నారు...మిగిలిన 103 క్యాంటీన్లను సెప్టెంబర్ ఐదో తేదీన ప్రారంభిస్తామన్నారు.అన్న క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేసే టెండర్లను హరేకృష్ణ మూవ్ మెంట్ సంస్థ దక్కించుకుందని చెప్పారు...గత టీడీపీ ప్రభుత్వంలోనే పట్టణ ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లు ప్రారంభించిన తర్వాత వాటికి వచ్చిన స్పందన చూపి గ్రామీణ ప్రాంతాల్లో కూడా 152 క్యాంటీన్లు ప్రారంభించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని,టెండర్లు పిలిచినప్పటికీ... ఆ తర్వాత జరిగిన పరిణామాలు,ఎన్నికలు రావడంతో అమల్లోకి రాలేదన్నారు...ప్రతి పేదవాడికి ఐదు రూపాయిలకే చక్కటి భోజనం అందించాలని సీఎం చెప్పారన్నారు మంత్రి...దేశంలో ఎన్నో క్యాంటీన్లు చూశానన్న మంత్రి....హరేకృష్ణ మూవ్ మెంట్ కిచెన్ లాంటి కిచెన్ మరెక్కడా లేదన్నారు...

ఎంతో పరిశుభ్ర వాతావరణంలో ప్రతిరోజూ లక్ష మందికి ఆహారం సరఫరా చేసే భారీ కిచెను ఏర్పాటు చేసిన సంస్థను అభినందిస్తున్నట్టు మంత్రి తెలిపారు...కేవలం మూడు గంటల్లోనే లక్షమందికి ఆహారం సిద్దం చేసే భారీ కిచెన్ ఇంకెక్కడా లేదన్నారు.ఈ భారీ కిచెన్ ఏర్పాటుకు 22 కోట్లు ఖర్చయింది...మరోవైపు అన్న క్యాంటీన్ల కోసం భారీగా విరాళాలు ఇచ్చేందుకు ఎంతో మంది ముందుకొస్తున్నారు....ఈరోజు కూడా ఎస్ ఎల్ వీ గ్రూప్ శ్రీనివాసరాజు కోటి రూపాయిలు విరాళం ఇచ్చారని చెప్పారు...అయితే అన్న క్యాంటీన్ల కోసం ప్రత్యేకంగా కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి అన్న క్యాంటీన్ చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసినట్లు మంత్రి నారాయణ చెప్పారు..పేదలకు కడుపునిండా భోజనం పెట్టే అన్న క్యాంటీన్ల కోసం విరాళాలు ఇవ్వాలనుకుంటే అన్న క్యాంటీన్స్, అకౌంట్ నెంబర్ 37818165097, చంద్రమౌళి నగర్, గుంటూరు, ఐఎఫ్ ఎస్ సీ నెంబర్ 0020540, అకౌంట్‌కు పంపించవచ్చని సూచించారు.

## మురారి మనోజ్ కుటుంబ సభ్యులకు అభినందనలు







(షణ్ముఖ వెలుగు, చేజర్ల, ఆగస్టు 13)

గత సంవత్సరం వినాయక నిమజ్జనం సందర్భంగా దురదృష్టవశాత్తూ మరణించిన మురారి మనోజ్ కుమార్ జయంతి సందర్భంగా కోవూరు మండలం గంగవరం గ్రామములో వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్ని, మురారి మనోజ్ కుమార్ సేవా సమితిని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదువుతున్న మురారి మనోజ్ కుమార్ గత సంవత్సరం వినాయక నిమజ్జనం సందర్భంగా దురదృష్టవశాత్తూ విద్యుత్ షాక్‌కు గురై మరణించడం జరిగింది. చేతికి అందివచ్చిన కుమారుడు మరణించినప్పటికి వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు దుఃఖాన్ని దిగమింగుకుని చనిపోయిన మురారి మనోజ్ కుమార్ పేరుతో సేవా సమితిని ఏర్పాటు చేసి, నా చేతులు మీదుగా ప్రారంభించారు. అదే విధంగా రక్త దానం శిబిరాన్ని ఏర్పాటు చేసి యువకులు చేత రక్తదానం చేయించి మరికొందరి ప్రాణాలు కాపాడడానికి తోడ్పడుతున్నారు. అదేవిధంగా మంగళవారం పేదలకు వస్త్ర దానం చేశారు. ఈ సందర్భంగా ఇటువంటి బృహత్తర కార్యక్రమాలు చేపట్టి, అందరికీ ఆదర్శంగా నిలిచిన వారి తండ్రి మురారి వెంకట శేషయ్య కు , వారి కుటుంబ సభ్యులకు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఇక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. కార్యక్రమములో మనోజ కుమార్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వారందరినీ ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలు చేపట్టినందుకు వారికి వేంకటేశ్వర రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుటూరు శ్రీధర్ నాయుడు, బుదవరపు శివకుమార్, రహ్మతుల్లా, ఆదర్శ్,బోల చిన్న, మాభాష తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి**
**ప్రజలకు మంచి చేసే విషయంలో పార్టీలు అడ్డు కాదు**
**సీఎం, డిప్యూటీ సీఎం, ఎంపీ సహకారంతో అభివృద్ధి చేస్తాం**
**విడవలూరులో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 13)





ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీలకతీతంగా పని చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మంగళవారం విడవలూరు మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గత అయిదేళ్లుగా గ్రామాల అభివృద్ధి కుంటుపడిం దన్నారు. ఎక్కడా చిన్న రోడ్డు వేసిన దాఖలాలు లేవని తెలిపారు. ఓ వైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే దశలవారీగా అభివృద్ధి చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికే సాధ్యమ న్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి కోవూరు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్లు, తాగునీరు లాంటి మౌలిక సదుపాయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్ శాఖామంత్రి పవన్ కళ్యాణ్ గార్లను కలిసి వివరించామన్నారు. వారు సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఎమ్మెల్యే స్థాయిలో తన వల్ల గ్రామానికి ఏదైనా మేలు జరుగుతుందనుకుంటే పార్టీలకతీతంగా తనను కలవొచ్చని ప్రజాప్రతినిధులకు సూచించారు. అందరి లక్ష్యం ప్రజా సమస్యల పరిష్కారమే కావాలని చెప్పారు. కార్యక్రమంలో జెడ్ పి టి సి తుమ్మల లక్ష్మయ్య, ఇంఛార్జి ఎంపీపీ సౌందర్య, టిడిపి సీనియర్ నాయకులు చెముకుల కృష్ణ చైతన్య, చెముకుల శ్రీనివా సులు, ఓగు నాగేశ్వర రావు, సమాధి శీనయ్య, బెజవాడ వంశీ రెడ్డి, చలంచర్ల కామేశ్వరమ్మ, ఊటుకూరు విజయభాను రెడ్డి, ఆవుల వాసు రవి, జనసేన నాయకులు గుడి హరి కుమార్ రెడ్డి, బిజెపి నాయకులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పరమత సహనం నాకు పుట్టుకతో భారత దేశం నేర్పిన గుణం

- మీ మతాన్ని ఆరాధించండి
- పక్కవారి మతాలను గౌరవించండి
- ఇది నా గురువు పవన్ కళ్యాణ్ నేర్పించిన లక్షణం
- సంకల్పాన్ని ముందుకు నడిపించే వారే గురువు

(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, ఆగస్టు 13)

ఈ నెల 18న ఆదివారం టౌన్ హాల్లో గీతా విశిష్టతను తెలియజేస్తూ జరిగే కార్యక్రమమునకు విచ్చేయాలని జనసేన నాయకులు గునుకుల కిషోర్‌ను వారి స్వగృహంలో ఓం ఓం స్మరణ గ్రూపు సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను ముస్లిం అయినా అనేక విమర్శలను ఎదుర్కొంటూ భగవద్గీత సారాంశాన్ని తాను తెలుసుకున్నానని, అందరికీ ఈ సారాంశాన్ని తెలిపేందుకు బాధ్యతగా ప్రతి ఇంటికి భగవద్గీత అనే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తూ దాదాపు 2000 మందితో గీతా జయంతి నిర్వహించడమే కాక విద్యాబోధనతో పాటు భగవద్గీత అధ్యయనం అవసరం అంటూ పవిత్ర కార్యాన్ని శ్రీకారం చుట్టిన నజీర్ అభినందనీయులు అన్నారు. ఎంతోమంది తమ పిల్లలకు భగవద్గీత సారాంశాన్ని తెలియ చెప్పాలనుకున్నా వారి బిజీ లైఫ్‌తో కార్యాన్ని ముందుకు తీసుకెళ్ల లేకపోతున్నారు. ఆ కార్యాన్ని తన భుజాలపై వేసుకొని ముందుకు సాగుతున్న నజీర్ గారితో నడుస్తున్న జయలక్ష్మి వారి శిష్య బృందానికి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జయలక్ష్మి భర్త కీర్తిశేషులు భాస్కర్ రెడ్డి ఓంకార ధ్వని వైబ్రేషన్ అనేక రకమైన రుగ్మతలు దూరమవుతాయని, ప్రాణాయామం, యోగా వంటివి ఆరోగ్యానికి మంచివని, ఎంతో మంది అనారోగ్యాలను ఎటువంటి వైద్యం లేకుండా వీటితో నయం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. మంచి కోరుకునే ఇటువంటి గొప్ప వ్యక్తుల సహకారంతో పవిత్ర కార్యం నిర్విరామంగా ముందుకు సాగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.





## రెండో రోజు సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు రిఫ్రెషర్ శిక్షణ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 13)

మార్కాపురం ఎంపీడీఓ కార్యాలయంలో రెండోరోజు సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమాన్ని మార్కాపురం మండల పరిషత్ అధ్యక్షురాలు బండి లక్ష్మీదేవి ప్రారంభించారు. మంగళవారం పారిశుధ్యంపై శిక్షణ నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ వ్యక్తిగత స్థాయిలో, గృహ, కుటుంబ స్థాయిలో, సామాజిక స్థాయిలో, సమాజ స్థాయిలో పారిశుధ్యం యొక్క ఆవశ్యకతను గురించి వివరించారు. గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని కోరారు. ఏపీ పంచాయతీరాజ్ చట్టంలోని పలు నిబంధనల గురించి డీఎల్‌డీవో సాయికుమార్ వివరించారు. దరిమ డుగులోని ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌లో క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఎంపీడీవో చందన మాట్లాడుతూ వ్యర్థాల ప్రాసెసింగ్, కంపోస్ట్ ఎరువు తయారీని ఆచరణాత్మకంగా చూపించడానికి మార్కాపురం మండలంలోని మోడల్ ఎస్‌డబ్ల్యూ పీసీ షెడ్ దరిమడుగుకు ఫీల్డ్ ట్రిప్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. దీని ద్వారా తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసేలా ప్రజల్లో అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఈఓపీఆర్‌అండ్‌ఆర్‌డీ రామ్ మోహన్‌రెడ్డి, రిసోర్స్ పర్సన్ కిషోర్, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్ర పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ






(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, ఆగస్టు 13)

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని వివేకానంద విద్యాపీఠం నుండి విద్యార్థులతో 100 మీటర్ల జాతీయ జెండాతో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ తిరంగా ర్యాలీని రాష్ట్రీయ స్వయంసేవక్ నెల్లూరు విభాగ్ ప్రచారక్ నవీన్, పాఠశాల ప్రిన్సిపాల్ మల్లికార్జునలు జెండా ఊపి తిరంగా ర్యాలీని ప్రారంభించారు. ఈ తిరంగా ర్యాలీ వివేకా నంద విద్యాపీఠం నుండి పట్టణంలోని నాలుగు మాడ వీధులలో విద్యా ర్థులతో వందేమాతరం, భారత్ మాతాకీ జై నినాదాలతో పట్టణ పుర వీధులు మారుమ్రోగాయి.. ఈ సందర్భంగా 77 సంవత్సరాల స్వత ంత్రంలో దేశ ప్రజలందరూ ప్రతి ఇంటా జరుపుకునే గొప్ప పండుగ స్వాతంత్ర దినోత్సవమని, ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండా ను ఎగరవేసి దేశభక్తిని చాటుకొని దేశ సమైక్యతను తెలియ జేయాలని పలువురు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంపర్క ప్రముఖ కాలం రాజు రామకృష్ణ, పాఠశాల సెక్రటరీ దేవిశెట్టి చంద్రశేఖర్, ఆర్ఎస్ఎస్ నగర కార్యవాహ అంజిరెడ్డి, ఏబీవీపీ నగర కార్యదర్శి పవన్ కుమార్, ఏవిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శశీంద్ర, జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ నారాయణ, వెంకటేశ్వర్లు,భాను తేజ, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో ఆజాది కా అమృత్ మహెూత్సవ్ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 13)

మండల కేంద్రమైన శాఖ గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ పాలకుడు డి. కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆజాది కా అమృత్ మహెూత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య సమర యోధుల త్యాగఫలాలను స్మరించుకుంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులను పంపించి సహకరించిన సెయింట్ పీటర్స్ యాజమాన్యం డి.రత్నకుమార్, డి డేవిడ్ ఇద్దరికీ గ్రంథ పాలకుడు డి కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.